



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 130 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 మంగళవారం 29 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్







# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

## పార్లమెంట్ ఆవరణలో విపక్షాల నిరసనలు

న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):

బీహార్ ఓటర్ల జాబితా సవరణ పై వరుసగా సోమవారం కూడా నిరసనలు కొనసాగాయి. అసాధారణ రీతిలో పార్లమెంట్ భవన ఆవరణలో పలు ప్రతిపక్ష పార్టీలు సవరణకు వ్యతిరేకంగా నిరసనలకు దిగాయి.ఈ ప్రదర్శనలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్, ఎస్‌పి నాయకులు అఖిలేష్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సర్ కటౌట్లను చింపివేశారు. సర్‌పేరిట వెలిసిన చెత్త బుట్టల్లో ముక్కలు పడేశారు. బీహార్‌లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ మిషతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏకంగా ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకుందని, ఎన్నికల సంఘం పావు అయిందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోనియా , రాహుల్, ప్రియాంక, ఖర్గే ,టిఎంసి ఎంపిలు డెరెక్ ఓ బ్రెయిన్ , డిఎంకె ఎంపి కనిమొళి ఇతరులు ఈ పక్రియ ఉపసంహరణకు డిమాండ్ చేస్తూ నినాదాలకు దిగారు.



## ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా దివ్య

### అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):

ఫిడే ప్రపంచ మహిళల చెస్ ఛాంపియన్‌గా అవతరించిన దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సిఎం రేవంత్ పోస్టు పెట్టారు. దివ్య దేశ్‌ముఖ్ తోటి భారతీయ గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో తలపడి ప్రతిష్టాత్మక – టైటిల్‌ను సాధించడం చాలా గొప్ప విషయమని, ఇద్దరూ కలిసి దేశం గర్వపడేలా చేశారని ఆయన కొనియాడారు. సెమీ–ఫైనల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడించి, మన సత్తా ఏంటో చూపించారని ఆయన ప్రశంసించారు. సరైన అవకాశాలు లభించినప్పుడు మహిళలు ఎంత ఎత్తుకు ఎదగగలరో నిరూపించారని ఆయన తెలిపారు. మీ ప్రయాణం ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతుందని, దివ్య దేశ్‌ముఖ్ , కోనేరు హంపిలు ఇద్దరూ రాబోయే రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కాగా, ఫైనల్స్‌లో వీరిద్దరి మధ్య జరిగిన తొలి ర్యాపిడ్ –టై బ్రేకర్ డ్రాగా ముగియగా రెండో గేమ్‌లో మొత్తం 75 ఎత్తుల్లో దివ్య విజయం సాధించారు. 2025 ఫిడే మహిళల ప్రపంచ కప్ ఫైనల్స్‌కు చేరిన తొలి క్రీడాకారిణిగా ఆమె నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే టోర్నీలో విజేతగా ఆవిర్భవించడం విశేషం.

## కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

### గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క

హైదరాబాద్,జూలై28(సమయజ్యోతి):

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు.




## పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

- మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది
- ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి
- మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం
- లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు–బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు.




## పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

### ట్రంప్ జోక్యంపై పరోక్షంగా లోక్‌సభకు జైశంకర్ వివరణ

న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):

భారత్–పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు.





## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### పహల్గామ్ ఉగ్రవాదుల హతం

### నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

శ్రీనగర్,జూలై28(సమయజ్యోతి):

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ‘ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)‘ ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు– సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ – లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.

## ‘మాల్దీవుల అధ్యక్షుడిని కౌగిలించుకునే ముందు మతం అడిగారా?’..

### ప్రధాని మోదీపై మమతా బెనర్జీ ఫైర్



కోల్‌కతా:జూలై28(సమయజ్యోతి)

పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ప్రధాని మోదీపై మండిపడ్డారు. మాల్దీవుల అధ్యక్షుడిని కౌగిలించుకునే ముందు ఆయన మతం ఏమిటని మీరు అడిగారా? అని ప్రశ్నించారు. మాల్దీవులకు రూ.4,850 కోట్ల ప్యాకేజీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం బెంగాల్‌కు నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. సోమవారం బిర్భూమ్ జిల్లాలోని బోల్పూర్‌లో చేపట్టిన భాషా ఉద్యమాన్ని మమతా బెనర్జీ ప్రారంభించారు. తన జీవితాన్ని వదులుకుంటాను కానీ తన భాషను ఎవరూ లాక్కోనివ్వబోనని అన్నారు.కాగా, ఈ సందర్భంగా ప్రధాని మోదీపై మమతా బెనర్జీ మండిపడ్డారు. ‘మీరు అరబ్ దేశాలకు వెళ్లి షేక్‌లను కౌగిలించుకున్నప్పుడు, వారు హిందువులా లేదా ముస్లింలా అని అడుగుతారా?’ అని ప్రశ్నించారు. మోదీ మాల్దీవుల పర్యటనను కూడా ఆమె తీవ్రంగా విమర్శించారు. ‘బెంగాల్‌కు రావాల్సిన బకాయిలు ఇవ్వని మీరు, మాల్దీవుల అధ్యక్షుడ్ని కౌగిలించుకుని 5,000 కోట్లు విరాళంగా ఇచ్చినప్పుడు ఆయన మతం ఏమిటని మీరు అడిగారా?’ అని దుయ్యబట్టారు.మరోవైపు భాష ఆధారంగా విభజనను తాను కోరుకోవడం లేదని మమతా బెనర్జీ తెలిపారు. బెంగాలీ వలసదారులపై దాడులకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఎన్ఆర్సీ, నిర్బంధ శిబిరాలను బెంగాల్‌లో అనుమతించబోనని స్పష్టం చేశారు.



## పాలన గాలికి.. ప్రగతి కాటికి.. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం: కేటీఆర్

హైదరాబాద్: జూలై28(సమయజ్యోతి)

ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం అంటూ.. మేజర్ పంచాయతీల వరకే పరిమితమైన మద్యం దుకాణాలను పల్లెలకు విస్తరించాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాలపై విమర్శలు చేసిన హస్తం పార్టీ, అధికారం దక్కించుకున్న తర్వాత ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్నదని ధ్వజమెత్తారు. నాగు ప్రగతి బాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని విమర్శించారు. మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునేందుకు కుట్ర పన్నుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.‘నాడు కేసీఆర్ పాలనలో పల్లె, పల్లెకు ప్రగతి రథచక్రాలు. ప్రతి చేనుకు నీళ్లు.. ప్రతి చేతికి పని. ఇంటింటికి తాగునీళ్లు.. ఆడబిడ్డలకు తప్పిన ఇబ్బందులు. నాడు ప్రగతిబాట పట్టిన తెలంగాణను తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నారని నిందలు. నేడు పల్లె, పల్లెలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మద్యం ప్రియుల బలహీనతను రాష్ట్ర ఖజానాకు ఆదాయ వనరుగా మార్చుకునే కుట్ర. అన్ని రంగాలలో తెలంగాణ ప్రగతిని దెబ్బతీసి .. ఇప్పుడు తీరిగ్గా ఆదాయం కోసం మద్యం అమ్మకాలను నమ్ముకున్న అసమర్థ కాంగ్రెస్ సర్కార్.ఏడాది క్రితం సగటున ఒక వ్యక్తి మద్యం కోసం చేసే ఖర్చు రూ.897. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సగటున ఒక వ్యక్తి మద్యం మీద చేస్తున్న ఖర్చు రూ.1623కు పెరిగింది. లైసెన్స్ గడువు మూడేళ్లకు పెంచి, ధరఖాస్తు ధర రూ.3 లక్షలకు పెంచాలని నిర్ణయం. నాడు మద్యం అమ్మకాలపై విమర్శలు, నేడు అధికారం దక్కించుకుని ఆదాయం కోసం మద్యం అమ్మకాలనే నమ్ముకున్న కాంగ్రెస్ సర్కార్. ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికీ మద్యం. పాలన గాలికి.. ప్రగతి కాటికి’ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## పహల్గామ్ ఉగ్రవాదుల హతం

## నలుగురిలో ముగ్గురిని మట్టుబెట్టినట్లు సమాచారం

**శ్రీనగర్,జూలై28(సమయజ్యోతి):**

జమ్మూ కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరగింది. రెండు నెలల క్రితం పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడ్డ నలుగురిలో ముగ్గురిని భద్రతా బలగాలే ఎన్‌కౌంటర్ చేశాయి. అమాయకుమైన 26 మంది టూరిస్టుల్ని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ, లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెస్టిస్టెంట్ ఫ్రంట్(టీఆర్ఎఫ్)' ఉగ్రవాదులు చంపేశారు. ప్రకృతి అందాలను చూడటానికి వచ్చిన పర్యాటకుల్ని మతం పేరు అడుగుతూ చంపేశారు. ఈ ఘటన తర్వాత సంఘటనా స్థలం నుంచి పారిపోయారు. అయితే, ఈ ఘటనకు పాల్పడిన ముగ్గురు పాకిస్తాన్ అనుమానిత ఉగ్రవాదుల్ని జమ్మూ కాశ్మీర్‌లో సైన్యం చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉగ్రవాదులు సైన్యం జరుపుతున్న ఎన్‌కౌంటర్‌లో చిక్కుకున్నట్లు- సంబంధిత వర్గాలు చెప్పాయి. హిర్వాన్ - లిద్వాస్ ప్రాంతంలో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. గత 2 నెలలుగా ఈ ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. 'ఆపరేషన్ మహదేవ్' పేరుతో భద్రతా బలగాలు ఉగ్రవాదుల కోసం వేట మొదలుపెట్టి, ఉగ్రవాదుల్ని హతం చేశారు. భారత సైన్యం, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సీఆర్పీఎఫ్), జమ్మూ కాశ్మీర్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. నివేదికల ప్రకారం, ఈ ముగ్గురు ఉగ్రవాదుల్ని భద్రతా బలగాలు మట్టు-పెట్టినట్లు- తెలుస్తోంది. అయితే, ఈ విషయం అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది. శ్రీనగర్‌లోని దాచిగమ్ నేషనల్ పార్క్ సమీపంలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు కొనసాగాయి. కనీసం ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు చుట్టుముట్టాయి. వీరు పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులని తెలుస్తోంది.హర్వాన్ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్లు- నిఘా వర్గాల సమాచారంతో నెల రోజుల నుంచి గాలింపు చేపట్టారు. చివరకు సోమవారం ఉదయం దాచిగమ్ అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా.. భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ వ్యక్తి ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. అప్పటి నుంచి భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట సాగిస్తున్నాయి. లష్కరే తయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'కు చెందిన ఉగ్రవాదులు ఈ దాడికి పాల్పడినట్లు- ప్రాథమికంగా నిర్ధరించారు.

మొదటి పేజీ తరువాయి

# కెసిఆర్ పాలనలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దుర్వినియోగం

## గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూలై28(సమయజ్యోతి):**

గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పు కొచ్చారు. హైదరాబాద్‌లో ఇవా(సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టించవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు- చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ఎ÷-లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని మంత్రి సీతక్క తెలిపారు.అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పాక్‌తో కాల్పుల విరమణలో మూడో వ్యక్తి లేడు

## ట్రంప్ జోక్యంపై పరోక్షంగా లోక్‌సభకు జైశంకర్ వివరణ

**న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):**

భారత్-పాక్ మధ్య ఇటీవల జరిగిన కాల్పుల విరమణలో అమెరికా ప్రమేయం ఎంతమాత్రం లేదని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారం ప్రత్యేక చర్చలో జైశంకర్ పాల్గొంటూ.. కాల్పుల విరమణకు సంబంధించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని చెప్పారు. అమెరికా మధ్యవర్తిత్వంపై వస్తున్న ఊహాగానాలను కొట్టివేశారు. ఏప్రిల్ 22- జూన్ 17 మధ్య ప్రధానమంత్రి మోదీ, డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ కాల్ సంభాషణలు జరగలేదని సభకు వివరించారు. భారత్-పాక్ మధ్య డైరెక్ట్ కమ్యూనికేషన్ అనంతరమే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చినట్టు- చెప్పారు. ఇందులో మూడో పార్టీ ప్రమేయం లేదని స్పష్టం చేశారు. పాకిస్థాన్ కాల్పులపై భారత్ విరుచుకుపడటంతో కాల్పుల విరమణకు సిద్ధంగా ఉన్నాంటూ పాక్ నుంచి భారత ప్రభుత్వానికి ఫోన్ కాల్స్ వచ్చాయని, అయితే ప్రొటోకాల్ ప్రకారం ఇలాంటి సమాచారం అధికారికంగా పాకిస్థాన్ డీజీఎంఓ నుంచి రావాలని ఇండియా పట్టు-పట్టిందని జైశంకర్ సభకు తెలిపారు. లష్కరే తొయిబా ప్రాక్సీ అయిన ది రెసిస్టెంట్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించడం వెనుక భారత దౌత్యానికి క్రెడిట్ దక్కుతుందని జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి చిరకాలంగా పాకిస్థాన్ మద్దతిస్తున్న విషయాన్ని ఇండియా బలంగా ప్రపంచ దేశాల ముందుకు తీసుకువెళ్లిందన్నారు. ప్రపంచానికి పాకిస్థాన్ నిజస్వరూపం వెల్లడించడంలో సక్సెస్ అయ్యామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా సహించేది లేదనే విధానాన్ని ఇండియా అనుసరిస్తోందన్నారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదంపై పోరు కేవలం ఆపరేషన్ సిందూర్‌కు పరిమితం కాదని, దేశ ప్రజలు, వారి ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు. జాతీయ భద్రతపై భారత్ దృఢ వైఖరి కొనసాగిస్తుందని, పాకిస్థాన్ జాతీయులకు వీసా ఆంక్షలు కొనసాగుతాయని వివరించారు. ఉగ్రవాదం ముప్పును ఎదుర్కొనేందుకు అనుసరిస్తు విస్తృత వ్యూహంలో భాగంగానే ఈ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# పల్గామ్ దాడి ఉగ్రవాది హతం

## పార్లమెంట్ చర్చలో బిజెపి ఎంపి బైజయంత్

**న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):**

జమ్మూకశ్మీర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న యాంటీ- టెర్రర్ అపరేషన్ లో పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉన్న ఒక టెర్రరిస్టును బలగాలు మట్టుబెట్టినట్టు బీజేపీ ఎంపీ బైజయంత్ జే పాండా లోక్‌సభకు తెలిపారు. ఆపరేషన్ సింధూర్‌పై సోమవారంనాడు ప్రత్యేక చర్చలో ఆయన పాల్గొంటూ, ఆపరేషన్ సింధూర్‌పై ఒకవైపు సభలో చర్చజరుగుతుండగా మరోవైపు ఆపరేషన్ మహదేవ్ నడుస్తోందని, ఈ ఆపరేషన్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. వీరిలో ఒక ఉగ్రవాదికి పహల్గాం ఉగ్రదాడితో ప్రమేయం ఉందని వివరించారు. ఆపరేషన్ సింధూర్ హైలైట్స్‌ను జే పాండా వివరిస్తూ, భారత వాయిసేన పాక్‌లోని 11 వైమానిక స్థావరాలను లక్షయంగా చేసుకుందని, 20 శాతం పాక్ వాయిసేన ఆస్తులను ధ్వంసం చేసిందని చెప్పారు. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టినట్టు- చెప్పారు. ఈ దాడులను పాకిస్థాన్ తిప్పికొట్టడంలో విఫలమైందన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ వైఫల్యాన్ని విపక్షాలు గుర్తించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. గతంలో జరిగిన ఉగ్ర ఘటనలను జే పాండా గుర్తు చేస్తూ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలకు దీటు-గా సమాధానం ఇవ్వలేకపోయాయని అన్నారు. ఇంతకుముందు తరచూ పాక్ ప్రేరేపిత దాడులు ఇండియాపై, ప్రజలపై జరిగేవని, 2005లో ఢిల్లీ వరుస పేలుళ్లు, 2006లో వారణాసి బాంబింగ్స్ జరిగినప్పుడు కేవలం మాటలతోనే సరిపుచ్చారని అన్నారు. 2008 ముంబై దాడుల తర్వాత మన సాయుధ బలగాలు ప్రతీకార చర్యలకు ఎ÷-లాన్ చేసినప్పటికీ ప్రభుత్వం అనుమతించ లేదని విమర్శించారు. ఆరు నెలల తర్వాత అప్పటి ప్రధానమంత్రి.. పాకిస్థాన్ అధ్యక్షుడిని కలిసి చర్చలు కొనసాగించాలని నిర్ణయించారని గుర్తుచేశారు. ఉగ్రవాదంపై చేష్టలుడిగి చూడటం, బుజ్జగింపు విధానాలకే ప్రభుత్వాలు పరిమితమయ్యాయని విమర్శించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాక్ వైఫల్యాలు విపక్షాలకు కనిపించకపోవడం

# సిగాచీ మృతుల కుటుంబాలకు అందని సాయం

## కోటి పరిహారం ప్రకటించినా బాధితులకు దక్కలేదు

## కుటుంబాలతో కలసి కలెక్టరేట్‌కు హరీశ్‌రావు నిరసన

**సంగారెడ్డి,జూలై28(సమయజ్యోతి):**

సిగాచీ బాధిత కుటుంబాలకు ఇప్పటికీ పరిహారం అందలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ ఆయన సంగారెడ్డి అదనపు కలెక్టర్‌ను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సిగాచీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇప్పిస్తామని సీఎం చెప్పారు. రోజులు గడుస్తున్నా.. ఎవరూ పట్టించు కోవడం లేదు. పరిహారం అందలేదని బాధిత కుటు-ంబసభ్యులు ఆందోళనలో ఉన్నారు. ఎప్పుడు పరిహారం ఇస్తారని నిలదీస్తున్నారు. పరిహారం కోసం అధికారులను కలిస్తే నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు. కొన్ని కుటు-ంబాలకు రూ.లక్ష పరిహారమే అందింది. మృతులు, క్షతగాత్రుల వివరాలు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఎంత మందికి పరిహారం ఇచ్చారో అధికారికంగా చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటు-ంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు. ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. 'సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటు-న్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టు-కుంటు-న్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడు తున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార్ఖండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటు-ంబసభ్యులు బాధపడుతున్నారు. సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటు-ంబీకులు అంటు-న్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడించలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడించకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలన్నారు. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు.



అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి' అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటు-ంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు.అసలు ఈ సిగాచీ ప్రమాదం ఎలా జరిగిందో ఎందుకు బయట పెట్టడంలేదన్నారు. అందరికీ డెత్ సర్టిఫికెట్, పంచనామా కాపీ, ఎఫ్ఐఆర్ కాపీలు ఒక ఫోల్డర్‌లో పెట్టి కుటుంబసభ్యులకు ఇవ్వాలన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో రేవంత్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. చావుబతుకుల్లో కొట్టుమిట్టాడుతున్న వారికైనా మంచి వైద్యం అందించాలన్నారు. ఎస్ఎల్బీసీ ఘటన జరిగితే సమన్వయం చేయలేదు. సొరంగం భవిష్యత్తు ప్రశ్నార్థకం అయ్యింది. ఎస్ఎల్బీసీలో ఆరు శవాలు, సిగాచిలో 8 మంది శవాలు మొత్తం 14 శవాలు ఏమయ్యాయి..? మిస్సింగ్ అని ఎలా తప్పించుకుంటారు..? బాధితుల గోస వినపడటం లేదా..? సీఎం ఇలాంటి విషయంలో బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదు. ఇప్పటి-కై-నా కళ్ళు తెరువాలి. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే బీఆర్ఎస్ తరఫున పోరాటం తీవ్రతరం చేస్తాం అని హరీశ్‌రావు హెచ్చరించారు.

# పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

మొదటి పేజీ తరువాయి

## మన సైనిక సత్తాను ప్రపంచమంతా గుర్తించింది

## ఉగ్రదాడికి ప్రతీకారంగానే ఉగ్రమూకలపై దాడి

## పాక్ దాడిని ప్రతిదాడితో ఘోరంగా దెబ్బతీసాం

## మన సైన్యం నిర్వహించిన పాత్ర అమోఘం

## లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చలో రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,జులై28(సమయజ్యోతి):**

ఆపరేషన్ సిందూర్ భారత్ సత్తాకు నిదర్శనమని, మన వీరజవాన్ల పాత్ర వెలకట్ట లేనిదని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి మన సత్తా చాటామని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో సోమవారంనాడు ప్రత్యేక చర్చను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో మిలటరీ యాక్షన్ చేపట్టింది. దీనిపై ప్రత్యేక చర్చలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటూ, కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ సిందూర్ పూర్తి చేశామని చెప్పారు. పహల్గాం దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాజ్‌నాథ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు ప్రతిగా పాక్ ఉగ్రవాద స్థావరాలపై వ్యూహాత్మకం గా దాడి చేశామని, 9 ఉగ్ర శిబిరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని, 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టు-బెట్టిందని సభకు తెలిపారు. పాక్‌లో సామాన్యులకు ఇబ్బంది లేకుండా దాడులు చేశామన్నారు. సిందూర్ అనేది వీరత్వం, శౌర్యానికి ప్రతీక అని అభివర్ణించారు. ఉగ్రవాద శిబిరాలు, వారి మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుని వారిని మట్టు-బెట్టడమే లక్ష్యంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టామని అన్నారు. ఆత్మరక్షణ కోసమే సైనిక చర్య తీసుకున్నామని, రెచ్చగొట్టడానికో, విస్తరణవాదంతోనే కాదన్నారు.మే 10వ తేదీన సుమారు 1.30 గంటలకు కూడా ఇండియాపై క్షిపణలు, డ్రోన్లు, రాకెట్లు-, ఇతర సుదీర్ఘ శ్రేణి ఆయుధాలపై దాడులకు పాక్ తెగబడిందని చెప్పారు ఎస్-400, ఆకాశ్ మిజైల్ సిస్టమ్ పూర్తిగా పాక్ దాడులను విఫలం చేశాయని అన్నారు. పాకిస్థాన్‌లోని పలు వైమానిక కేంద్రాలపై భారత వాయిసేన భీకరంగా విరుచుకు పడటంతో పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి కాల్పుల విరమణ ప్రతిపాదన చేసిందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌కు విరామం ఇచ్చేందుకు కేవియట్‌తో ఆమోదించామని తెలిపారు. భవిష్యత్తులో పాక్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా ఆపరేషన్ తిరిగి ప్రారంభిస్తామని చెప్పారు. ముందుగా నిర్ణయించిన రాజకీయ, మిలటరీ లక్ష్యాలు నెరవేరడంతో ఆపరేషన్ సింధూర్‌కు విరామం ఇచ్చిందని, ఒత్తిళ్ల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నామనేదే పూర్తిగా తప్పని వివరించారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ అబద్ధం చెప్పకుండా ఉండేందుకే తాను ప్రయత్నించానని చెప్పారు. ఆపరేషన్ సిందూర్‌లో ఎన్ని విమానాలు కూలిపోయాయంటూ కొందరు విపక్ష సభ్యులు ప్రశ్నించారని, అయితే ఆ ప్రశ్న మన జాతీయ భావోద్వేగాలకు ప్రతిబింబించేదిగా లేదని తాను భావిస్తున్నానని రాజ్‌నాథ్ చెప్పారు. ఎన్ని శత్రు విమానాలను కూల్చేశారని మాత్రం విపక్షాలు ప్రశ్నించ లేదన్నారు. ఉగ్రవాద శిబిరాలను కూల్చేశారా అని తప్పనిసరిగా వాళ్లు ప్రశ్నించి ఉంటే దానికి అవునన్నదే తన సమాధానమని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందా అని అడగవచ్చని, అందుకు అవునన్నదే తన సమధానమని అన్నారు. మన సాహస జవాన్లు ఎవరైనా మరణించారా అని అడిగితే లేదన్నదే తన సమాధానమని అన్నారు. మన సైనికులెవ్వరికీ ఎలాంటి హాని జరగలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. రాజ్‌నాథ్ ప్రసంగిస్తున్న సేపు అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. పహల్గాంలో ఉగ్రదాడి హేయమైన చర్య అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను కాల్చి చంపారన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు ముందు భారత సైనికులు చాలా జాగ్రత్తలు తీసుకున్నారని, పాకిస్థాన్‌లోని సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దాడులు జరిపారని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని గట్టిగా చెబుతున్నాం. ఇలాంటి ఆపరేషన్లు జరిగినప్పుడు చిన్న చిన్న విషయాలు పట్టించుకోకూడదు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటి ప్రశ్నలు ఎప్పుడూ వినలేదు. ఇలాంటి విషయాల్లో ఆచితూచి, ఆలోచించి ప్రశ్నలు అడగాలన్నారు. 1962లో చైనాతో యుద్ధం జరిగినప్పుడు విపక్షాలు ఎలాంటి ప్రశ్నలు వేశాయో తెలుసుకోవాలి. ఆనాడు విపక్షాలు భారత భూభాగం, మన సైనికుల పరిస్థితి గురించి ప్రశ్నించాయి. మన సైనికుల చర్యను వాజ్‌పేయీ ప్రశంసించారు. 1999లో శాంతియుత పరిస్థితిని కోరుతూ వాజ్‌పేయీ లాహోర్ యాత్ర చేపట్టారు. పాకిస్థాన్‌తో భారత్ స్నేహం కోరుకుంటోందని ఆనాడు వాజ్‌పేయీ చెప్పారు. స్నేహ హస్తం చాచడమే భారత్ గొప్పతనం. ఆనాడు వాజ్‌పేయీ తీవ్ర నిర్ణయం తీసుకుంటే పాక్ మర్నాడు సూర్యోదయం చూసేది కాదు. శాంతి కోరడం భారత్ రక్తంలోనే ఉంది. యుద్ధాలు కోరుకోం. ప్రతి విషయాన్ని మానవత్వ కోణంలో ఆలోచిస్తాం. తుపాకులు పేలితే ఎవరూ మిగలరని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ అధికారులు పాల్గొన్నారు. దీనిని బట్టి వారిని ఆ దేశం ఎలా పెంచి పోషిస్తుందో స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటివరకు మనం ఎవరిపైనా దాడి చేయలేదు. పాకిస్థాన్ చరిత్ర, అక్కడి ఉగ్రవాదం గురించి తెలుసుకొని మాట్లాడాలి. మనిషి.. నీతి, నిజాయతీతో బతకాలని తులసీదాస్ దోహాలో చెప్పారు. భారత స్నేహహస్తాన్ని పాక్ అందు కోలేకపోయింది. మనదేశ ప్రజలను చంపుతుంటే సైన్యం చూస్తూ ఊరుకోదు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం.. ఆ దేశానికే ఇబ్బందిగా మారుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# బీహార్ ఓటర్ల జాబితా సవరణ

వారికి ప్రతిపక్ష ఎంపీలంతా వంత పలికారు. దీనితో సభా ప్రాంగణం దద్దరిల్లింది. సర్‌తో ప్రజాస్వామ్య హననం అంటూ భారీ స్థాయిలో కటౌట్లను పట్టు-కుని ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో ప్రదర్శనకు దిగాయి. దీనితో భద్రతా సిబ్బంది అప్రమత్తం కావల్సి వచ్చింది. స్టాప్ సర్ అంటూ ప్రతిపక్షాలు పార్లమెంట్ ఆవరణలో నిరసనకు దిగడం ఇది ఐదోరోజు అయింది. పార్లమెంట్ మకరద్వారం వద్ద ప్రతిపక్ష ఎంపీలు గుమికూడారు. కాంగ్రెస్, టిఎంసి, డిఎంకె, ఆర్జేడీ, వామపక్షాల ఎంపిలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. దీనితో ఇండియా కూటమి సంఘటిత వైఖరి స్పష్టం అయింది. ఈ నిరసనలలో ఆప్ ఎంపిలు కన్పించలేదు. అణగారిన వర్గాల ఓటు-హక్కును హరించివేసేందుకు కేంద్రం కుట్ర పన్నిందని, దీనిని అడ్డుకుని తీరుతామని ప్రతిపక్షాలు స్పష్టం చేశాయి. పార్లమెంట్ ఉభయసభల్లోనే కాకుండా వెలుపల కూడా ప్రతిపక్షాలు తమ నిరసనలను ఉధృతం చేయడంతో సర్ వ్యవహారం ఇక ఎటు- నుంచి ఎటు-దారితీస్తుందనేది వెల్లడికాని పరిస్థితి ఏర్పడింది.ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ బిజెపిల ఉమ్మడి మనువాద భావాల దాడికి అనుమతించేది లేదని విపక్షాలు స్పష్టం చేశాయి. సర్ ఓట్ల చోరీకి రూపొందించిన ప్రమాదకర దొడ్డిదారి. ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని రాహుల్ గాంధీ ఎంపిల ప్రదర్శన దశలో తెలిపారు. ప్రతిపక్షం అంతా సంఘటితంగా వ్యవహరించాలి. ఈ కుట్రను అడ్డుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ పక్రియను నిలిపివేసే వరకూ ప్రతిపక్షాల నిరసనలు ఆగబోవని ఆయనఫేస్‌బుక్ ద్వారా ప్రకటించారు.

# పవన్ కళ్యాణ్ అంటే పిచ్చి.. ఆయన ఎంగిలి అంటే ఎంతో ఇష్టమంటూ నటి కామెంట్స్

సినిమాలు, రాజకీయాలు రెండింట్లోనూ చిత్తశుద్ధితో పని చేస్తున్న పవర్ స్టార్‌కు దేశ వ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులున్నారు. అందులో వీరాభిమానులు కూడా ఉన్నారు. వారిలో తాజాగా తెరపైకి వచ్చిన నటి నివేతా మనోజ్. పవన్ కళ్యాణ్ నటించిన 'హరి హర వీరమల్లు' ఇటీవల థియేటర్లలో విడుదలైంది.ఈ సినిమాతో అందరి దృష్టిని ఆకర్షించింది. కొద్ది సంవత్సరాలుగా టాలీవుడ్‌లో ప్రయోగాత్మక పాత్రలు చేస్తూ వస్తున్న నివేతా మనోజ్ ఈ సినిమాలో అందరిని ఆకర్షించిన పాత్ర చేయకపోయిన, హరిహర వీరమల్లు సక్సెస్ మీట్‌లో ఆమె ప్రవర్తన మాత్రం దేశవ్యాప్తంగా అభిమానుల దృష్టిని ఆకర్షించింది.సక్సెస్ మీట్ వేదికపై నివేతా, పవన్ కళ్యాణ్ పాదాలకు నమస్కరించడం, ఆయనతో ఫోటో దిగుతూ ఆనందోత్సాహంతో స్టేజ్‌పైనే గంతులు వేయడం అన్నీ నెట్టింట్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఈ ఒక్క వీడియోతో ఆమె పేరు గూగుల్ ట్రెండింగ్‌లోకి వచ్చేసింది. అప్పటి నుంచి ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూలు వైరల్ అవుతున్నాయి. తాజాగా నివేతా ఓ ఇంటర్వ్యూలో చెప్పిన విషయాలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. పవన్ కళ్యాణ్ తాగిన వాటర్ బాటిల్‌ని దాచుకుందని, ఆయన వాడిన మాస్క్‌ని తీసుకెళ్లి, తన ముక్కుకి పెట్టుకొని సంతోషపడిందని పేర్కొంది. సెట్స్‌లో పవన్ కళ్యాణ్ తో మాట్లాడకపోయిన ఆయన పీల్చిన గాలిని నేను పీలుస్తున్నాననే ఆనందం చాలా ఉంది. ఆయనకి వాటర్ ఇచ్చిన బాయ్ నాకు కూడా ఇస్తాడు కాబట్టి చాలా మురిసిపోయానని పేర్కొంది నివేతా.దీన్ని పిచ్చి అంటారంటే.. ఇది పిచ్చేనండీ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేసింది నివేతా. ఈ అమ్మడు నటించిన చిత్రాలు ఎక్కువగా గుర్తింపు రాలేకపోయినా, 'డార్లింగ్'లో ఓ చిన్న పాత్రతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, ఇప్పుడు పవన్ ఫ్యాన్‌గా ఆమెకే ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టింది.

# చెత్త బయట వేస్తే ఫైన్ సరే..

## చెత్త బండి రాకుండా రోడ్డు కబ్జా చేశారు..చెత్త ఎక్కడ వేయాలి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అదిలాబాద్**

అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజశ్రీ షా ఆదేశాల మేరకు ఇక పై స్వచత కొరకు అదిలాబాద్ మున్సిపల్ ఫరిదిలో ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే ఫైన్ వేయనున్నారు, ఇది హర్షించదగ్గ విషయం అయినప్పటికీ కే అర్ కే కాలనీ లో ఒక వీధిలోకి ప్రజలు నడక కష్టం ఉంది చెత్త బండి ఎలా వస్తుంది అని ప్రశ్నిస్తున్నారు , గతంలో ఈ రోడ్డు బాగు చేయమని పలు మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం లేదని, చెత్త బండి రాకుంటే చెత్త ఎక్కడ వేయాలని, ప్రజలు ఇక నైన చెత్త బండి వచ్చే ఎర్పాటు చేయాలని అధికారులను వేడుకుంటున్నారు, అలాగే రోడ్డు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు




# నిబంధనల ప్రకారం కోడిగుడ్ల సరఫరా టెండర్ల నమోదు చేయాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు అవసరమైన కోడిగుడ్ల సరఫరా చేసేందుకు నిబంధనలు ప్రకారం టెండర్ దాఖలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ఆయన జిల్లా స్థాయి కోడి గుడ్ల ప్రోక్యూర్ మెంట్ పై నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశంలో పాల్గొన్నారు.ఒక సంవత్సరం పాటు కోడిగుడ్ల సరఫరా టెండర్ ప్రక్రియ పై జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు మధ్యాహ్న భోజన పథకం మినహాయించి ఒక సంవత్సరం పాటు అవసరమైన కోడి గుడ్లు ప్రమాణాల ప్రకారం సరఫరా చేసేందుకు టెండర్ ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ ను దాఖలు చేయాలంటే తెలంగాణలోని కోళ్ల ఫారం గల పౌల్ట్రీ రైతులు గత 3 సంవత్సరాల ఓనర్ షిప్ (2022-25) చూపించే టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని, లీజ్ కోళ్ల ఫారంకు అర్హత లేదని, అగ్ మార్క్ సర్టిఫికేషన్ ఉండాలని, ఒక కోళ్ల ఫారం 8 జిల్లాల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, టెండర్ డాక్యుమెంట్ లో ఉన్న గుడ్లలో కనీసం 40 శాతం వరకు సొంతంగా కోళ్ల ఫారం నుంచి ఉత్పత్తి చేయాలని మిగిలినవి పౌల్ట్రీ రైతుల నుంచి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి సర్టిఫికేషన్ తో టై అప్ చేసుకోవచ్చని అన్నారు. టెండర్ దాఖలు చేసే పౌల్ట్రీ రైతులకు గత మూడు సంవత్సరాలలో ఒక సంవత్సరంలో ఐదు కోట్ల రూపాయల విలువగల గుడ్లు సరఫరా చేసిన అనుభవం ఉండాలని, వార్షిక టర్న్ ఓవర్ 4 కోట్ల పైగా ఉండాలని, అవసరమైన లైసెన్సులు ఉండాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవత్సరం పాటు అవసరమైన కోటి 34 లక్షల 6 వేల 730 కోడిగుడ్లు సుమారుగా అవసరం ఉన్నాయని, ప్రతి కోడి గుడ్డుకు 7 రూపాయల చొప్పున నెక్ రేట్స్ ప్రకారం ప్రభుత్వం చెల్లింపు చేస్తుందని, వీటీ పంపిణీకి ఆసక్తి, అర్హత గల వారు నాన్ రిఫండబుల్ డీడీ 10 వేల రూపాయలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రాజన్న సిరిసిల్ల పేరు మీద డిడి తీసి టెండర్ దాఖలు చేయాలని, టెండర్ దక్కిన వారు 1% ఈ.ఎం.డీ క్రింద 9 లక్షల 38



వేల 471 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. కోడిగుడ్ల సరఫరా టెండర్ బిడ్ డాక్యుమెంట్ జూలై 29 లోపు డౌన్ లోడ్ చేసుకోని ఆగస్టు 7,2025 సాయంత్రం 4 గంటల లోపు ఆన్ లైన్ లో, ఆగస్టు 8,2205 సాయంత్రం 4 గంటల లోపు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు టెండర్ డాక్యుమెంట్లు హార్డ్ కాపీలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆగస్టు 12న టెక్నికల్ బెడ్, 13న ఫైనల్ బెడ్ ఓపెనింగ్ ఉంటుందని పేర్కొన్నారు. టెండర్లను ఆన్ లైన్ లో ఈ - టెండరింగ్ ప్లాట్ ఫామ్ లో మాత్రమే నమోదు చేయాలని, ఆఫ్ లైన్ విధానంలో అనుమతించడం లేదని అన్నారు. టెండర్ దాఖలు సమయంలో తప్పుడు సమాచారం అందిస్తే సదరు టెండర్ ను ఏ క్షణంలోనైనా రద్దు చేయడమే కాకుండా బిడ్లను బ్లాక్ లిస్ట్ చేయడం జరుగుతుందని, క్రిమినల్ ప్రాసీక్యూషన్ కూడా చేస్తామని అన్నారు. సమావేశంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, ఆయా విద్యాలయాల బాధ్యులు పాల్గొన్నారు.

# గడువు చెల్లిన ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 28**

సారంగాపూర్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఎరువులు, విత్తనాల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, రసీదు పుస్తకాలు తదితరాలను పరిశీలించారు. వానాకాలం సాగు సమయంలో రైతులకు ఎరువులు, విత్తనాల అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు సరిపడే నిల్వలు ఉండేలా పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. రైతులను మోసం చేసే చర్యలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గడువు ముగిసిన, నాణ్యతలేని ఎరువులు లేదా విత్తనాలు విక్రయిస్తే సంబంధిత విక్రేతలపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ తనిఖీలో జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారుల వృత్తిని పరిరక్షించాలి

## : తాసిల్దారుకు వినతి

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రభుత్వం, స్థానికంగా స్వర్ణకారుల వృత్తిని పరిరక్షించాలని కోరుతూ సోమవారం ముస్తాబాద్ తాసిల్దార్ సురేష్ కు మండల స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు బాలయ్య ఆధ్వర్యంలో స్వర్ణకారులు వినతి పత్రాన్ని అందజేశారు. తాము కొంతకాలంగా వృత్తి పరిరక్షణ కోసం వివిధ రూపాల్లో అభ్యర్థిస్తున్న యంత్రాంగం స్పందించకపోవడం దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికేతరులకు నగల దుకాణం ఏర్పాటుకు అనుమతించవద్దని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘ నేతలు సిహెచ్ అమర్, సిహెచ్ సత్యం, సిహెచ్ బ్రహ్మం వెంకటరమణ, అనిల్ పాల్గొన్నారు.



# ఆరోగ్యమే మహా భాగ్యం

**సమయజ్యోతి ప్రతినిధి హన్మకొండ**

ఆరోగ్యమే మహాభాగ్యం అని 59 వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి అన్నారు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని కమ్యూనిటీ హాల్లో ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు అనంతరం అధ్యక్షులు నూకల అంజి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చక్కటి ఆహార నియమాలు పాటిస్తూ వ్యాధులకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయం అన్నారు ఈ వైద్య శిబిరంలో షుగర్ పరీక్ష థైరాయిడ్ పరీక్ష కొలెస్ట్రాల్ పరీక్ష రక్త పరీక్ష ఈసీజీ పరీక్ష నిర్వహించారు గుండె డాక్టర్ మాధవి భోగల్ జనరల్ ఫిజీషియన్ యాట రోహిత్ రెడ్డి ఆప్తమాలజీ సర్జన్ వంగా హేమంత్ రెడ్డిలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రవాసి రెడ్డి పేరెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నేతాని శ్రీనివాస్ రెడ్డి పోగ్రాం కన్వీనర్ మట్టా రాజశేఖర్ రెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు వారి కుటుంబ సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు





# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

ప్రజావాణితో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 204 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 48, డీఆర్డీఓకు 28, ఎస్ డీ సీ కి 9, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 8, జిల్లా పంచాయతీ అధికారి 7, జిల్లా విద్యాధికారికి 6, సెస్, జిల్లా ఉపాధి కల్పన శాఖకు నాలుగు చొప్పున, మైన్స్, జిల్లా వైద్యాధికారి, డీసీ ఎస్ ఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్ డీ ఎస్ ఎల్ ఆర్, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ, ఈఓ ఎస్ ఆర్ ఆర్ టెంపుల్ వేములవాడ, ఎస్ సీ కార్పొరేషన్, సీ పీ ఓ కు ఒకటి చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తిలో నోముల శ్రీనివాస్ రెడ్డి సేవలు ఎనలేనివి

**సమయజ్యోతి ప్రతినిది హన్మకొండ**

ఉపాధ్యాయ వృత్తిలో నోముల శ్రీనివాస్ రెడ్డి సేవలు ఎనలేనివి అని డి టీ ఫ్ పత్రిక అధ్యాపక జ్వాల ప్రధాన సంపాదకులు ఎం గంగాధర్ అన్నారుబీమాదేవర పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్టడీసు గా చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి పదవీ విరమణ అభినందన సన్మాన సభ హన్మకొండ శ్యామల గార్డెన్స్ లో ఘనంగా జరిగింది ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీకాంత్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి టి ఎఫ్ పత్రిక అధ్యాపక జ్వాల ఎడిటర్ గంగాధర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుమారు 38ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎందరో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనత వారికి దక్కుతుందని అన్నారు వివిధ పాఠశాలల్లో సమర్థ వంతంగా చేసి విద్యా రంగం లో ఆయా పాఠశాలలను ముందంజ లో నిలిపారని అన్నారు లోక్ సత్తా ఉద్యమ సంస్థలో పనిచేసి అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఘనత వారికే దక్కుతుంది అన్నారు ఆత్మీయ అతిథి డెమాక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు వి రాజి రెడ్డి ఏ శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ సేవా భావమే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రీనివాస్ రెడ్డి ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు డి టి ఎఫ్ సంఘం లో అంకితభావం గల కార్యకర్తగా వివిధ పదవుల్లో పనిచేస్తూ సంఘం బలోపేతానికి ఎనలేని కృషి



చేశారని తెలిపారు కార్యక్రమానికివారి బంధుమిత్రులు ఉపాధ్యాయ మిత్రులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమానికి టీ పి టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ తిరుపతి పి ఆర్ టి యు జిల్లా అధ్య క్షులు మందల తిరుపతి రెడ్డి జాలి రాఘవ రెడ్డి నరహరి లక్ష్మ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకి రెడ్డి మహేందర్ హాసన్పర్తి మండల విద్యాధికారి అంబటి శ్రీనివాస్ రెడ్డి సునీత తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి పూర్వ విద్యార్థి రాగిడి మంగ రెడ్డి వియ్యంకులు డాక్టర్ భాగ్య రెడ్డి నోముల వసుమతి నోముల వాసుదేవ రెడ్డి పత్రిక సంపాదకులు ఆర్ రాజేశం హరి చంద్ర రెడ్డి నరహరి లక్ష్మా రెడ్డి మూల అన్నా రెడ్డి పత్తి రాజేందర్ రెడ్డి డా సహజ రెడ్డి మమత వి యుగంధర్ రెడ్డి గాడిపల్లి సురేందర్ రెడ్డి రజిత లక్ష్మి శ్రీలత పూర్వ విద్యార్థులు అయిత శ్రీనివాస్ పొత్కపల్లి బీమాదేవరా పల్లి వంగర విద్యార్థులు తదితరులు హాజరైనారు సుమారు 700 మంది వరకు ఉపాధ్యాయులు బంధు మిత్రులు పాల్గొన్నారు

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332
సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అపహాస్యం

వారం రోజులుగా పార్లమెంటులో ప్రతిష్ఠంభన కొనసాగుతూనే ఉంది. సమస్యలపై చర్చించాలన్న ఆసక్తి అధికార విపక్షాలకు లేకుండా పోయింది. సభ ప్రారంభం కాగానే గోడవ చేయడం విపక్షాల వంతు అయితే వాయిదా వేయడం స్పీకర్ విధిగా మారింది. సోమవారం ఉద్యం కూడా ఇదే తరహాలో మధ్యాహ్ననికి సభ వాయిదా పడింది. దీనిబదులు సమస్యలు ముందుకు వేసుకుని ఏరోజు ఏది చర్చించాలన్నది నిర్ణయం తీసుకోవచ్చు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివిధ రూపాల్లో చర్చించేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోవాలి. కానీ ప్రతిష్టంభనతో సాధించేదేమి లేదని ఇరు పక్షాలు కూడా గుర్తించాలి. ఇప్పుడు వర్షాకాల సమావేశాలు సైతం ఒక్కటంటే ఒక్క సమస్యపై చర్చించడం లేదు. ఈనెల 21న పార్లమెంట్ సమావేశాలు మొదలయ్యాయి. నేటికీ ఒక్క సమస్యపైనా చర్చలేదు. చర్చకు సిద్దమని అధికార పక్షం చెబుతున్నా.. విపక్షాలకు మాత్రం అవకాశం ఇవ్వడం లేదు. భారతదేశం, ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పడం మనకు బాగా అలవాటయ్యింది. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన పార్లమెంట్ అధికారంలో ఉన్న ఒకరిద్దరు నేతల కనుసన్నల్లో సాగుతున్నాయి. ఎందుకిలా అన్న ఆలోచన కూడా చేయడం లేదు. ఇదేదో అధికార,విపక్షాల సమస్యగా చూస్తున్నారు. ఇక్కడ 140కోట్ల ప్రజలంతా ఆందోళనలతో ఉన్నా పట్టించుకోవం లేదు. వరదలతో దేశం మునుగుతున్నా చర్చించడం లేదు. భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మేడిపండు చందంగా మారిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. వ్యక్తిస్వామ్యం, నిరంకుశత్వం ప్రబలిపోతోంది. పార్లమెంట్, అసెంబ్లీల్లో ప్రజల సమస్యల పై చర్చ జరగడం లేదు. అధికార విపక్షాలు కలసి ఇదేదో తమ సొంత జాగీరుగా భావించి.. సమావేశాలను నడుపుకుంటున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇదే తంతు సాగుతోంది. బిజెపి అధికారం చేపట్టిన తరవాత అసలు సమస్యలపై చర్చ అన్నది మరచిపోయారు. సమస్య ఏదైనా పార్లమెంటులో చర్చకు రావడం లేదు. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీల్లో ఇదే పద్దతి సాగుతోంది. రాష్ట్రాల్లో కూడా అధికార పార్టీ నేతలు చర్చలకు అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే చట్టసభల్లో చర్చించకుండానే చట్టాలు వస్తున్నాయి. చట్టసభల్లోచర్చించకుండా సమస్యలను దాట వేస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నామన్న ఆలోచనచేయడం లేదు. రాబోయే తరాలకు ఎలాంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయ ఎజెండాతో పనిచేయడం వల్లనే ఇలా జరుగుతోంది. ఇలా ఒక్క సమస్యపైనా చర్చించకుండా కాలం గడిపేస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ధరలు, జీఎస్టీ పెంపు, వరదలు, నిరుద్యోగం లాంటి అంశాలపై చర్చించి జవాబివ్వా లని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌ను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రవేశ పెడుతున్న వాయిదా తీర్మానాలను సభాపతులు బుట్టదాఖలు చేస్తున్నారు. కనీసం సభావ్యవహారాల కమిటీ సమావేశాల్లో కూడా కీలక అంశాలపై చర్చకు సమయాన్ని కేటాయించేందుకు ప్రభుత్వం మనస్ఫూర్తిగా ముందుకు రావడం లేదు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైనప్పుడల్లా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించడానికి తాము సిద్ధమని ప్రధాని మోడీ, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. తొలిరోజు ప్రధాని మోడీ కూడా సభ సజావుగా సాగాలని, ఈ సమావేశాలకు ప్రాధాన్యం ఉందని అంటున్నారు. అయితే పార్లమెంట్ సమావేశమైన తర్వాత అలాంటి సుహృద్భావ వాతావరణం మాత్రం కనపడడం లేదు. నిజంగా ఎందుకు ఇలా చేస్తున్నారో బిజెపి అగ్రనేతలు చెప్పాలి. ఎందరో కొత్త సభ్యులు పార్లమెంట్ గడప తొక్కారు. వారికి రూల్స్ కూడా తెలియకుండానే సమావేశాలు వాయిదా పడుతున్నాయి. ఈ తరహా జరుగుతున్న సమావేశాలతో ప్రజలకు ఏం సమాధానం చెబుతారో చెప్పాలి. పార్లమెంట్ సమావేశాలు జరిగినప్పుడల్లా అసలు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఎక్కడుందన్న అనుమానం కలుగుతుంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమై వారం రోజులైనప్పటికీ ఒక్కరోజు కూడా పార్లమెంట్ సరిగ్గా సాగలేదు. వాయిదా తీర్మానాలతో విపక్షాలు ఆందోళన చేస్తున్నారు. స్పీకర్లు వాయిదాలు వేస్తున్నాయి. తాజాగా పార్లమెంట్ వ్యవహారాల పరిస్థితి ఇది. పార్లమెంట్‌ను నడిపించేందుకు రాజనీతిజ్ఞత అవసరం. మనం ఉన్నదే ప్రజల కోసం అన్న కోణంలో అధికార పక్షం ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండి..సమస్యలపై చర్చించడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలి. ఇలా నిరంకుశంగా వెళితే ఎంతటి వారికైనా ప్రజలు శిక్ష వేయక మానరు. మళ్లీ మాదే అధికారం అన్న అహంకార ధోరణి పనికిరాదు. పదేళ్లపాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ అదేరీతిలో ప్రవర్తించి ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయింది. బిజెపి కూడా ఇదే ధోరణితో సాగితే ప్రజలు కూడా చాపచుట్టినట్లు చుట్టి బంగాళాఖాతంలో విసరేస్తారని గుర్తించాలి. చట్టసభల్లో ప్రజా సమస్యలను చర్చించేందుకు విపక్షాలకు అవకాశం ఇవ్వాలి. వారు సమస్యలను ప్రస్తావిస్తే చర్చించాలి. చర్చల ద్వారా ప్రజల మనోగతాన్ని తెలుసుకునే ప్రయత్నం చేయాలి. అప్పుడే చట్టసభలకు విలువ ఉంటుంది. గతంలో ఎప్పుడూ చర్చలకు ప్రాధాన్యం ఉండేది. సమస్యలపై తక్షణ చర్చలు చేపట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. చట్టసభలకు గౌరవం ఇనుమడించేలా అధికార విపక్షాలు కలిసి పనిచేయాలి. చట్టసభలను పాలకులే ఎక్కువగా గౌరవించాలి. ప్రజల సమస్యలపై చర్చించడం అలవాటు చేసుకోవాలి. ప్రజల సమస్యలపై చర్చించిన తరవాతనే విధాన నిర్ణయాలు తీసు కోవాలి. లేకుంటే ప్రజలు ఓ కంట కనిపెడుతుంటారని గుర్తించాలి. పార్లమెంటులో మంచి సంప్రదాయం నెలకొల్పేందుకు బిజెపి నేతలు ముందుకు రాకుంటే వారికి కూడా చరిత్రగుణ పాఠం చెప్పడం ఖాయం.

# ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం

## రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెల్లడి

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో



ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను సోమవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ అంకిత్ లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గడిచిన 13 సంవత్సరాల తరువాత ప్రజల కొత్త రేషన్ కార్డుల కలను రాష్ట్ర ప్రభుత్వం సాకారం చేసిందని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అందించలేదని ఆక్షేపించారు. ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్డులు అందిస్తోందని గుర్తు చేశారు. ఇది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. ఇంకనూ అర్హులైన వారు మిగిలి ఉంటే, దరఖాస్తులు చేసుకోవాలని, కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని భరోసా కల్పించారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే 11,852 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని, మరో 84,232 మంది సభ్యుల పేర్లను కొత్తగా రేషన్ కార్డుల జాబితాలో చేర్చడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలోని నార్త్, సౌత్ మండలాల పరిధిలోని 3174 కుటుంబాలకు కొత్త కార్డులు, 16,687 మంది సభ్యుల పేర్లను కొత్తగా నమోదు చేయడం జరిగిందని వివరించారు. గత ప్రభుత్వ అసంబద్ధ పాలనా విధానాల వల్ల రూ. 7.80 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతులకు 22వేల కోట్ల రూపాయల రుణ మాఫీ, 9వేల కోట్ల రైతుబంధు నిధులు ఖాతాలలో జమ, రూ. 500 లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల అమలు తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అని స్పష్టం చేశారు. సన్న బియ్యం పంపిణీ బీజేపీ పాలిత రాష్ట్రాలు సహా దేశంలోనే మరెక్కడా లేదని, కేవలం తెలంగాణలో అమలవుతోందని అన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్లు మంజూరు చేశామని, ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నిధులను తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని సూచించారు. ఎవరైనా లబ్దిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫిర్యాదు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని షబ్బీర్ అలీ హెచ్చరించారు. అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, పూర్తి పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అర్హులైన వారికి మాత్రమే కార్డులు మంజూరు అయ్యేలా పకడ్బందీ పరిశీలన జరుపుతున్నామని అన్నారు. ఇంకనూ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతోందని, అర్హత కలిగిన కుటుంబాలకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నుడా ఛైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సౌత్, నార్త్ తహసీల్దార్లు బాలరాజు, విజయ్ కాంత్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 112 దరఖాస్తులు

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 112 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో పాటు, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావు లకు అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## రోడ్డు పై ప్రమాదకరంగా ఉన్న ముళ్ళ పొదలు పిచ్చి మొక్కలను తొలగించిన బీ ఆర్ ఎస్ నాయకులు

సమయజ్యోతి న్యూస్ జూలై 28 బజార్ హత్నూర్ బోథ్

బోథ్ మండలంలో బోథ్ సొనాల ప్రధాన రహదారికి వై జంక్షన్ వద్ద ఉన్న ముళ్ళ పొదలు పిచ్చి మొక్కల తో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక పోవడం తో ఎన్నో ప్రమాదలు జరుగుతున్నాయి గమనించిన సొనాల బీ ఆర్ ఎస్ నాయకులు వెంటనే జే సి బీ సహాయంతో వాటిని తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎం పీ పీ తుల శ్రీనివాస్, సుధీర్ రెడ్డి ఈర్ల అభిలాష్ సాయి రెడ్డి అభిలాష్ శుభమ్ తదితరులు పాల్గొన్నారు



# నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దాం

## ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్,

నిజామాబాద్ ను గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుద్దామని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం నగరంలోని మారుతీనగర్ లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు వీలుగా ప్రభుత్వం వన మహోత్సవం ద్వారా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తోందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు ఈ బృహత్తర కార్యంలో భాగస్వాములై వన మహోత్సవంను విజయవంతం చేయాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల ప్రాణికోటికి స్వచ్ఛమైన గాలి లభించడంతో పాటు భవిష్యత్ తరాలు ఆరోగ్యకరమైన జీవనాలు వెళ్ళదీసేందుకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఈ ఏడాది 51లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, పూర్తి స్థాయి లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇళ్ల వద్ద మొక్కలు నాటే వారికి కూడా ప్రభుత్వం తరపున ఉచితంగా మొక్కలు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు, ఇంచార్జి డీఎఫ్ఓ నిఖిత, అదనపు కలెక్టర్ అంకిత్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఆయా పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.



# జూరల 12 గేట్లు ఎత్తివేత

గద్వాల,జులై28(సమయజ్యోతి):

జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల జలాశయానికి ఇన్ ఎలో1,00,257 వేల క్యూసెక్కులుండగా ఔట్ ఎ÷-లో 92,556 క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 12 గేట్లు- ఎత్తివేసి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 318.816 మీటర్లు ఉండగా ప్రస్తుత నీటి నిల్వ 317.170 మీటర్లుగా ఉంది. జూరాల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 7.795 టిఎంసిలుండగా ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థం 9.657 టిఎంసిలుగా ఉంది. విద్యుత్ ఉత్పత్తి ఐదు కేంద్రాలలో కొనసాగుతోంది.

# మహిమాన్వితం నాగుల పంచమి



శ్రావణ మాసం లో వచ్చే నాగుల పంచమి ఎంతో ప్రాధాన్యత సంతరించు కుంటుంది మంగళవారం రావడం శుభ ప్రదం అన్ని ఆలయాలలో నాగుల పంచమి భక్తి భావం తో జరుపుకుంటారు నాగేంద్ర స్వామి ఆలయాల్లో బాగా జరుపుతారు శివుని మెడలో ఆభరణంగా ఉండే నాగేంద్రుడిని పూజించడం హిందువుల ఆచారం. ఈ రోజున పాలు,పూలతో నాగదేవతను పూజిస్తారు. వెండి, రాగి, రాతి, చెక్క మొదలైన చేసిన నాగ పడిగెలకు భక్తులు ఆరాధిస్తుంటారు. సాక్షాత్తు పరమేశ్వరుడే “నాగపంచమి”నాడు భక్తులు ఆచరించాల్సిన విధులను పార్వతీ దేవికి వివరించినట్లుగా స్కాందపురాణం చెబుతోంది.

పంచమి రోజున నాగప్రతిమకు పంచామృతము, జాజి, సంపెంగ, గన్నేరు వంటి పుష్పాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, పాయసము నివేదించాలని ముక్కంటి. పార్వతికి వివరించినట్లు ఆ పురాణం పేర్కొంటుంది. అందుచేత నాగపంచమి రోజున సూర్యోదయమునకు ముందే ఐదు గంటలకే లేవాలి. శుచిగా తలస్నానము చేసి, ఎరుపురంగు బట్టలు ధరించాలి. పూజామందిరమును, ఇల్లును శుభ్రం చేసుకుని గడపకు పసుపు కుంకుమ, గుమ్మాన్ని తోరణాలతో అలంకరించు కోవాలి. పూజామందిరము, ఇంటిముందు ముగ్గులు పెట్టాలి. పూజ కొరకు గంధము, కుంకుమ, ఎరుపు వస్త్రము, నాగేంద్ర స్వామి, పాముపడగ, తెల్లని అక్షింతలు, ఎర్రటి పువ్వులు (కనకాంబరాలు), మందారమాలతో పాటు నైవేద్యం కోసం చలిమిడి, చిన్న చిన్న ఉండ్రాళ్లు, వడపప్పు, అరటిపండ్లను సిద్ధం చేసుకోవాలి. అంతేగాకుండా రెండు ఎర్రటి మట్టి ప్రమిదలను తీసుకుని దూదితో 7 వత్తులలో నేతితో దీపం వెలిగించాలి. నాగపంచమి రోజున ఉదయం 9 గంటల లోపు పూజను పూర్తి చేయాలి. పూజ చేసే సమయంలో నుదుట కుంకుమను ధరించి, పడమర దిక్కున తిరిగి పూజించాలి. “ఓం నాగరాజాయనమః” అనే మంత్రమును 108 మార్లు జపించి, పూజకు సిద్ధం చేసుకున్న నాగప్రతిమ లేదా నాగేంద్ర స్వామి చిత్రపటమునకు కర్పూర హారతులిచ్చి, నైవేద్యం సమర్పించు కోవాలి. కర్పూర హారతులిచ్చేందుకు ముందు నాగ అష్టోత్తరము, నాగ స్తోత్రము, నాగస్తుతి, నాగేంద్ర సహస్రనామములలో ఏదైనా ఒక దానితో నాగేంద్ర స్వామిని ప్రార్థించవచ్చు. ఇంకా నాగపంచమి రోజున ఇంటికి వచ్చే ముత్తైదువులకు నాగేంద్ర నిత్యపూజ, నాగదోష-పరిహారము వంటి పుస్తకములను తాంబూలము, పసుపు, కుంకుమలతో కలిపి ఇస్తే పుణ్య ఫలం సిద్ధిస్తుందని భక్తుల విశ్వాసం. శ్రావణ శుక్ల పంచమి ఉదయమే తలస్నానము చేసి, ద్వారమునకిరువైపులా ఆవుపేడతో అలికి, పసుపు, బియ్యం పిండితో, ముగ్గులు వేసి, పసుపుతోకాని, అవుపేడతో కాని, బియ్యం పిండితో కాని నాగ చిత్రములు వేసి, ఆవుపాలు, వడపప్పు నైవేద్యము పెట్టవలెను. ఇలా చేసిన యింటిలోని వారు నాగదోషములు, అకాల మృత్యువు నుండి కాపాడబడి, పిల్లలకి, కళ్ళు, చెవులు, మూగ దోషములు పోవును. ఆయిల్లు పసిపాపలతో కళ కళ లాడుతుండును. చతుర్ధి నాడు ఉపవాసము ఉండి, పంచమినాడు ఐదు తలల పాము చిత్రములువేసి అనంతాది నాగ రాజులను లాజలు, పంచామృతము, గన్నేరు, సంపెంగ, జాజి పూలతో పూజించి ఏమి తరగకుండా, వండకుండా ఉన్న సాత్విక ఆహారము, పెసలు, చిమ్మిరి, చలిమిడి, పాలు నైవేద్యము చేసి, అవి సేవించి, ఉపవాసము చేయవలెనని నియమము. ఆడువారు, పిల్లలు, కన్నెలు, పుట్ట వద్దకు వెళ్లి అలంకరించి, యగ్నోపవీతములు, వస్త్రములు సమర్పించి పాలు పోసి, పూజలు చేయుదురు. పిల్లలు లేనివారు పుట్టకి, రావి చెట్టు మొదలు ప్రతిష్ఠించబడిన ప్రతిమలకి ప్రదక్షిణములు చేయవలెను. ఆమట్టిని పోత్తి కడుపుకి రాసుకొందురు. కొన్ని ప్రదేశాలలో కొబ్బరి చిప్పలకి రంగులు వేసి దారాలు కట్టి త్రిప్పుట ఆచారము. దీనిని గురించి కొన్ని కథలు కూడా ప్రచారములో ఉన్నాయి.

అలాగే నాగపంచమి నాడు పుట్టలకు పూజ చేయించడం, పాలు పోయడం వంటివి చేస్తే వంశాభివృద్ధి కలుగుతుందని పండితులు అంటున్నారు. దేవాలయములో నాగా అష్టోత్తరములు, పంచామృతములతో అభిషేకం వంటి పూజా కార్యక్రమాలు చేయిస్తే సకల భోగభాగ్యాలు ప్రాప్తిస్తాయని విశ్వాసం. చలి చీమ నుండి చతుర్ముఖ బ్రహ్మ వరకు, రాయి - రప్ప, చెట్టు -చేమ, వాగు- వరద, నీరు -నిప్పు, అన్నిటా అందరిలోనూ దైవత్వాన్ని దర్శించే విశిష్టమైన సంస్కృతి హిందువులది . హిడువుల దృష్టిలో పాము కుడా పరమాత్మ స్వరూపమే . వేయి పడగల ఆదిశేషుడు విష్ణుమూర్తికి పానువు . వాసుకి పమేస్వరుడి కంఠాభరణం. వినాయకుడు నాగ యజ్ఞోప వీతుడు . ఈ విధంగా బ్రాహ్మణులూ, ఋషులు, మునులు ... మానవజాతిని నమ్మించి సన్మార్గములో పయనించేటట్లు చేసారు ప్రతి ఒక్కరూ నాగ పంచమి రోజున ఆలయాలకు వెళ్లి సకల దేవతలను దర్శించు కుందాం

అనుముల ప్రవీణ్ శర్మ పౌరోహితులు
వెంకటేశ్వర స్వామి ఆలయం గోపాల్ పూర్ హన్మకొండ 9440427943
జూలై 29 న నాగుల పంచమి సందర్భంగా

## ఎగువ మానేరులో భారీగా చేరుతున్న వరద నీరు

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

భారీ వర్షాలతో పరివాహక ప్రాంతం ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద నీటితో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ప్రాంతంలోని ఎగువ మానేరు ప్రాజెక్టు నీటి సామర్థ్యం క్రమంగా పెరుగుతున్నది. సోమవారం ఉదయం వరకు 1473.80/1482.50 అడుగుల మట్టం ఉన్నది. మత్తడి దూకడానికి మరో 9 అడుగుల నీటిమట్టం చేరాల్సి ఉంది. ప్రాజెక్టులోకి 694 క్యూసెక్కుల నీరు ప్రవాహం వస్తున్నది.



## సబ్బండ వర్గాల సంక్షేమమే మా లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రపురం

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని సబ్బండ వర్గాల సంక్షేమం ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్సీ కాలనీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన నిధులతో పాటు 45 లక్షల రూపాయల సొంత నిధులను హాల్ నిర్మాణానికి కేటాయించినట్లు తెలిపారు బడుగు బలహీన వర్గాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందినప్పుడే సమానత్వం సిద్ధిస్తుందని తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అర్హులందరికీ ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు ప్రభుత్వ సహకారంతోపాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో ప్రతి గ్రామాన్ని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళుతున్నామని తెలిపారు అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు,ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి స్థానిక కార్పొరేటర్ పుష్పానగేష్ పరమేష్ యాదవ్ వివిధ దళిత సంఘాల ప్రతినిధులు స్థానికులు పాల్గొన్నారు



## తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాభివృద్ధికి విశేష కృషి సల్పిన అక్షర శిల్పి.

### జ్ఞానపీఠ్ అవార్డు సి నా రె జయంతి (జూలై 29)

సినారె గా పేరొందిన సింగిరెడ్డి నారాయణరెడ్డి తెలుగు కవి, సాహితీవేత్త. తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన ఎనలేని సేవలకు గాను ఆయనకు 1988లో విశ్వంభర కావ్యానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. సినారె రాజ్యసభ సభ్యునిగా కూడా పనిచేశారు. తెలుగు చలన చిత్ర రంగంలో ఆయన రాసిన పాటలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

సి. నారాయణరెడ్డి 1931, జూలై 29 న కరీంనగర్ జిల్లాలోని మారుమూల గ్రామం హనుమాజీపేట్లో జన్మించారు . తండ్రి మల్లారెడ్డి రైతు. తల్లి బుచ్చమ్మ గృహిణి. నారాయణ రెడ్డి ప్రాథమిక విద్య గ్రామంలోని వీధి బడిలో సాగింది. బాల్యంలో హరికథలు, జానపదాలు, జంగం కథల వైపు ఆకర్షితులయ్యారు . ఉర్దూ మాధ్యమంలో సిరిసిల్లలో మాధ్యమిక విద్య, కరీంనగర్లో ఉన్నత పాఠశాల విద్య అభ్యసించారు . హైదరాబాదు లోని చాదర్ఘాట్ కళాశాలలో ఇంటర్మీడియట్, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఏ. కూడా ఉర్దూ మాధ్యమంలోనే చదివారు . ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి తెలుగు సాహిత్యములో పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ, డాక్టరేటు డిగ్రీ పొందారు . విద్యార్థిగా శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో అనేక గ్రంథాలు చదివారు . నారాయణ రెడ్డి ది బాల్య వివాహం. భార్య పేరు సుశీల. ఈ దంపతులకు నలుగురు కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి. భార్య మరణానంతరం ఆమె పేరు మీద ఔత్సాహిక మహిళా సాహితీ కారులకు ఏటా అవార్డులు అందించారు సినారె. ప్రారంభంలో సికింద్రాబాదు లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అధ్యాపకుడిగా చేరి అటు తర్వాత నిజాం కళాశాలలో అధ్యాపకుడిగా పని చేశారు . ఉస్మానియా విశ్వవిద్యాలయములో ఆచార్యునిగా పనిచేస్తూ అనేక ఉన్నత పదవులు, బహుమతులు పొందారు . విశ్వనాధ సత్యనారాయణ తరువాత జ్ఞానపీఠ పురస్కారం పొందిన తెలుగు ససాహితకారుడు ఆయనే. విశ్వంభర కావ్యానికి ఆయనకి ఈ అవార్డు లభించింది. ఆయన ప్రధానంగా కవి అయినప్పటికీ ఆ కలం నుంచి పద్య కావ్యాలు, గేయ కావ్యాలు, వచన కవితలు, గద్య కృతులు, చలనచిత్ర గీతాలు, యాత్రా కథనాలు, సంగీత నృత్య రూపకాలు, ముక్తక కావ్యాలు, బుర్ర కథలు,గజళ్ళు, వ్యాసాలు, విమర్శన గ్రంథాలు, అనువాదాలు మొదలైనవి వెలువడ్డాయి. కళాశాల విద్యార్థిగా శోభ పత్రికకు సంపాదకత్వం వహించారు. రోచిస్, సింహేంద్ర పేరుతో కవితలు రచించేవారు . సినారె కవిత తొలిసారి జనశక్తి పత్రికలో అచ్చయింది. విద్యార్థి దశలోనే ప్రహ్లాద చరిత్ర, సీతాపహరణం వంటి పద్య నాటికలు, భలే శిష్యులు తదితర సాంఘిక నాటకాలు రచించారు . 1953 లో నవ్వని పువ్వు సంగీత నృత్య నాటిక ప్రచురితమైంది. అది సినారే తొలి ప్రచురణ. వెంటనే జలపాతం, విశ్వగీతి, అజంతా సుందరి వెలువడ్డాయి. రామప్ప సంగీత నృత్య రూపకం అన్ని భారతీయ భాషల్లోకి అనువాదమైంది. ఈయన పరిశోధన గ్రంథం ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు అత్యంత ప్రామాణిక గ్రంథంగా పేరు పొందింది. సినారె గ్రంథాలు ఇంగ్లీషు, ఫ్రెంచ్, సంస్కృతం, హిందీ, మలయాళం, ఉర్దూ, కన్నడం మొదలైన భాషల్లోకి అనువాదమయ్యాయి. ఆయనే స్వయంగా హిందీ, ఉర్దూ భాషల్లో కవితలల్లారు. అమెరికా, ఇంగ్లండు, ఫ్రాన్స్, రష్యా, జపాన్, కెనడా, ఇటలీ, డెన్మార్క్, థాయ్ ల్యాండ్, సింగపూర్, మలేషియా, మారిషస్, యుగోస్లోవియా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలను సందర్శించారు. 1990 లో యుగోస్లేవియా లోని స్రూగాలో జరిగిన అంతర్జాతీయ కవి సమ్మేళనంలో భారతీయ భాషల ప్రతినిధిగా పాల్గొన్నారు .

రచనా రంగమే కాక అయన తెలుగు సాహిత్య పత్రికగా స్రవంతి సాహిత్య మాసపత్రికను నిర్వహించారు. వేమూరి ఆంజనేయ శర్మ, చిరావూరి సుబ్రహ్మణ్యంతో పాటుగా సినారె పత్రికకు ప్రధాన సంపాదకత్వం వహించారు. వీరికి 1988వ సంవత్సరానికి ప్రతిష్ఠాత్మకమైన జ్ఞానపీఠ పురస్కారం లభించింది. ఇంకా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ బహుమతి, కేంద్ర సాహిత్య అకాడెమీ బహుమతి, భారతీయా భాషా పరిషత్ బహుమతి, రాజ్యలక్ష్మి బహుమతి, సోవియట్-నెహ్రూ బహుమతి, అసాన్ బహుమతి, పద్మశ్రీ 1977 , 1992 లో పద్మభూషణ్ పురస్కారాలు అందుకున్నారు.



ఉత్తమ పాటల రచయిత గా నంది పురస్కారం అందుకున్నారు. డా. బోయి భీమన్న జీవన సాఫల్య బహుమతి అందుకున్నారు.

ఆంధ్ర, కాకతీయ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మీరట్, నాగార్జున విశ్వ విద్యాలయాలు ఆయనకు గౌరవ డాక్టరేట్లను ప్రదానం చేశాయి. విద్యారంగంలోనూ, పాలనా పరంగా ఎన్నో పదవులు నిర్వహించారు . ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు గా (1981), అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు గా (1985) పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు గా (1989), ఆంధ్ర ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల సలహాదారు గా (1992)రాష్ట్ర సాంస్కృతిక మండలి అధ్యక్షుడిగా ఏడేళ్లు పని చేశారు. ఈయనను 1997 లో రాజ్యసభ సభ్యుడిగా నామినేట్ చేశారు. ఆరేళ్ళ పాటు సభలో అయన ప్రసంగాలు, చర్చలు, ప్రస్తావనలు అందరి మన్ననలనూ అందుకున్నాయి. 1993 నుంచి ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షుడిగా విలక్షణ కార్యక్రమాలు రూపొందించి తెలుగు భాషా సాహిత్య, సాంస్కృతిక అభ్యుదయానికి తోడ్పడ్డారు. సి. నారాయణ రెడ్డి 1962 లో గులేబకావళి కథ లోని పాటద్వారా సినిమా రంగం లోకి అడుగు పెట్టారు. నన్ను దోచుకుందువటే వెన్నెల దొరసానీ అనే పాటతో పేరుపొందారు. తర్వాత చాలా సినిమాల్లో మూడు వేలకు పైగా పాటలు రాశారు . నారాయణరెడ్డి 2017, జూన్ 12 న మరణించారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్, పైడిమెట్ట
9490833108.

## నూతన కార్డులు పేదలకు వరం

### : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్, నిర్మల్ బ్యూరో, జూలై 28.

అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సారంగాపూర్ మండలంలోని కౌట్ల గ్రామ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డితో కలసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులు పేదలకు వరంగా మారాయన్నారు. సారంగాపూర్ మండలంలో 1425 కార్డులు జారీ చేయడం జరిగిందన్నారు. నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 10,325 కార్డులు మంజూరుతో పాటు 2000 పైగా రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అభినందనీయం అన్నారు. రేషన్ కార్డులు లేక ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు రానివారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ ఆది, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# గిర్నూర్ లో అంతర్గత రోడ్లు బుదరమేం

సమయజ్యోతి న్యూస్ జూలై 28 బజార్ హత్నూర్

బజార్ హత్నూర్ మండలం లోని గిర్నూర్ గ్రామంలో అంతర్గత రోడ్లు బుదరమయంగా ఉన్నవి మరియు కొన్ని కాలనీ లో కరెంట్ స్తంభాలు మూడు నలుగు వందల దూరం నుంచి కేబుల్ వైరు తో ఇండ్ల లోకి కరెంట్ సరఫరా చేసుకువడం జరిగిందని కాలనీ వాసులు తెలిపారు ఇకనైనా సీ సీ రోడ్లు నిర్మించి మా కష్టాలు తీర్చగలరు అని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు



# నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలి

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

సమయజ్యోతి న్యూస్ జూలై 28 బజార్ హత్నూర్

గిరిజన గ్రామీణ ప్రాంతాల్లో బిటి రోడ్డు నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు కొరకు ప్రణాళిక సిద్ధం చేసి వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు అనుమతులు వచ్చేలా చూడాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అధికారులను కోరారు. హైదారాబాద్ లోని డీఎస్ఎస్ భవనంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ 7వ గిరిజన సలహా మండలి సమావేశంలో పాల్గొని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడారు . గిరిజనులతో పాటు గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇచ్చివిదంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి అటవీ అధికారులు గిరిజన మరియు గిరిజనేతరులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు కోరారు. గురుకుల పాఠశాలలో ప్రతి క్లాసులో అదనంగా 20 సీట్లు పెంచాలి. ఇంటర్ వరకు ఉన్న గురుకులాలను అప్ గ్రేట్ చేసి డిగ్రీ మరియు పీజీ వరకు అప్ గ్రేట్ చేసే విధంగా ప్రణాళిక చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు అయ్యే విధంగా చేయాలి అని కోరారు. మోడల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు కూడా అప్ గ్రేట్ చేయాలని కోరారు. ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు మంచి నాణ్యమైన భోజనాలు అందించాలి అని అధికారులకు కోరారు. మా బోథ్ నియోజకవర్గంలో కూడా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేయాలి అని అధికారులకు కోరారు. మా బోథ్ (గిరిజన) నియోజకవర్గనికి ఎస్ఎస్ డి ఎఫ్ లో నిధులు మంజూరు చేయాలి అని అధికారులకు కోరారు. గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యం అదేవిధంగా చర్యలు తీసుకోవాలి అని అన్నారు. నియోజకవర్గంలో చాలా వరకు గిరిజన నిరుపేద కుటుంబాలు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి అది మీరు దృష్టి పెట్టుకొని కాస్త ఎక్కువ మొత్తంలో ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని అన్నారు. అదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీ మంజూరు చేయాలి. యూనివర్సిటీ పాటు నా బోథ్ నియోజకవర్గంలో ప్రభుత్వ జనరల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందేవిధంగా అధికారులను కోరారు. గిరి వికాసం పతకం కింద సాగు లో ఉన్న ప్రతి ఎకరాకు గిరి వికాసం పథకంలో గిరిజన రైతుకు నీళ్ళు కరెంటు అందించాలి అని అందించాలి అని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కకొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎమ్మెల్యే కోవా లక్ష్మి మరియు గిరిజన శాఖ మరియు ఇతర శాఖ ఉన్నత అధికారులు పాల్గొన్నారు



## ప్రతి పౌరుడు.. నేర నియంత్రణలో భాగస్వామి కావాలి : ఏఎస్పీ రాజేష్ మీనా

సమయజ్యోతి న్యూస్ నిర్మల్ బ్యూరో జూలై 28.

జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ దిశానిర్దేశాల మేరకు ఈరోజు మామడ మండలం కమల్కోట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో అనుమతులు లేకుండా నడుపుతున్న (70) ద్విచక్రవాహనాలు, (01) ఆటోమొబైల్ వాహనాలు స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీనా మాట్లాడుతూ "ప్రతి గ్రామం, ప్రతి పౌరుడు, నేర నివారణలో భాగస్వామి కావాలి అన్నారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్ సమస్యలు, నిషేధిత మత్తు పదార్థాల వినియోగం, సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత, మద్యం సేవనం, మైనర్ల చేత వాహనాల నడపడం వంటి సామాజిక మలినతలపై విపులంగా వివరణనిచ్చారు. అలాగే ఆస్తి సంబంధ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం అని స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో పాటు, సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి, మామడ ఎస్ఐ అశోక్, లక్ష్మణా చందా ఎస్ఐ శ్రీనివాస్, మిగతా పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి..ట్రాక్టర్ ఇసుక రవాణకు 1500 కంటే ఎక్కువ ఛార్జ్ చేస్తే అధికారుల దృష్టికి తీసుకురావాలి

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెరగాలని , ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యే విధంగా అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మండలాల వారీగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలను మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వం 8 వేల 811 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5011 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 1485 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 122 గోడల దశ వరకు, 50 ఇండ్లు రూఫ్ వరకు నిర్మాణం జరిగాయని తెలిపారు. శ్రావణ మాసంలో పెండింగ్ ఇండ్ల మార్కింగ్ పనులు కూడా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి కమిటీ పని చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యాప్ లో సర్వే వివరాల నమోదు రెండు రోజులలో పూర్తి చేయాలని,ప్రతి మండలంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభమయ్యే విధంగా అధికారులు లబ్ధిదారులతో చర్చలు జరపాలని కలెక్టర్ తెలిపారు. నగదు సమస్య ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు కార్యచరణ చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరపు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, మన దగ్గర పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళేందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోనే కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలు, మోడల్ స్కూల్స్ లను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యా సంస్థల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉన్నాయా, నీరు నిల్వ ఉంటుందా, విద్యార్థులకు అందించే ఆహార , త్రాగునీటి నాణ్యత, ఎలా ఉంది వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది-గుండం మోహనరెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం



సంగారెడ్డిజిల్లా పటాన్ చెరువు మండలం ఇంద్రేషం ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడు సంవత్సరాలుగా పనిచేస్తున్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలు బందుగుల సంపూర్ణ సుహాసిని ఉద్యోగ విరమణ సందర్భముగా సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు శ్రీనివాసరావు అధ్యక్షతన పాఠశాల ఉపాధ్యాయుల సమక్షములో విద్యార్థుల ఆనందోత్సవాల మధ్యన ఉద్యోగ విరమణ అభినందన సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భముగా ఉద్యోగ విరమణ చేసిన సుహాసిని స్వామి దంపతులను గజమాల దుశ్శాలువ జ్ఞాపికలతో పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థుల బృందాలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్ బండి శాంతి మాజి విద్యాకమిటి బాధ్యులు బండి పురుషోత్తం అతిథులు మిత్ర బృందం ఆత్మీయ బంధువులు విద్యార్థుల కేరింతల మధ్యన ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమానికి తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులైన గుండం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉద్యోగ విరమణ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు బందుగుల సుహాసినికి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేసారు ఉపాద్యాయ వృత్తి అత్యుత్తమమైనదని ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి కోసం భావోద్రేకాలకు గురై అల్పాయుష్కులుగా మారుతారని విద్యార్థులు అభివృద్ధి పతంలో నడచి ఉపాధ్యాయులకు ఆనందాలను కల్పించిన వారు ధీర్ఘాయుష్కులుగా మారుతారని విద్యార్థులకు ఉపదేశించారు విద్యార్థులు బుద్ధిగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు ఉద్యోగ విరమణ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సంపూర్ణ సుహాసిసి విశ్రాంత ఉద్యోగుల సంఘంలోకి ఆహ్వానించారు ఈ ఉద్యోగ విరమణ సమావేశంలో పాల్గొన్న సంపూర్ణ సుహాసని జీవిత భాగస్వామి విశ్రాంత స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ ఆడిట్ బందుగుల స్వామి మాట్లాడుతు ఉపాధ్యాయ వృత్తి అత్యుత్తమమైన వృత్తి అని విద్యార్థుల తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు ఎనలేనివని కొనియాడారు పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు బంటు సత్యనారాయణ స్వయంగా రచించిన సన్మాన పత్రాన్ని సభికులకు వినిపించి ఉత్సాహ పరిచారు ఈ సమావేశంలో విజయశాంతి కుమారి ప్రేమలత విశ్రాంత ఫ్లైట్ ఇంజనీర్ సురేష్ బాబు విశ్రాంత గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మేషెక్ విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ సామ్యల్ విశ్రాంత ఉపాధ్యాయులు ప్రమీల కల్పన తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భముగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు సభికులను మంత్రముగ్దులను చేశాయి వీక్షకులు అందరిని ఆకట్టుకున్నాయి నృత్య ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను పలువురు అభినందించారు

# నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు

**కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపిన మంత్రి**

**కైకలూరులో ఇళ్ల నిర్మాణపై మంత్రుల సమీక్ష**

ఏలూరు,జులై28(సమయజ్యోతి):



రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో అర్హతగల ప్రతి పేదవానికి పక్కాఇల్లు నిర్మించాల న్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేశారు.కైకలూరు నియోజక వర్గంలో గృహ నిర్మాణ సమస్యలపై స్థానిక సిఎన్ఆర్ గార్డెన్స్ సమీక్ష నిర్వహించారు. కైకలూరు సియన్ ఆర్ గార్డెన్స్ లో సోమవారం నియోజక వర్గంలో ఇళ్ళ నిర్మాణాలు,ఇళ్ల పట్టాలు,ఇతర సమస్యలపై రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ సంయుక్తంగా అధికారులతో సమీక్ష సమావేశం పాల్గొన్నారు.నియోజక వర్గంలో మండలాలు వారీగా ఇళ్ల నిర్మాణాలు,ఇళ్ల స్థలపట్టాలు,ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కైకలూరు గ్రీన్ విలేజ్,కలిదిండి, మండవల్లి మండలాల్లోని లే అవుట్లలో సమస్యలపై సమీక్ష నిర్వహించారు.తొలుత కైకలూరు గ్రీన్ విలేజీని సందర్శించి అక్కడ అభివృద్ధికి నోచుకోక అస్తవ్యస్థంగా ఉన్న ప్రధాన రహదారులతోపాటు- అంతర్గత రహదారుల సమస్యను, తాగునీటి సమస్యను,విద్యుత్తు వంటి మౌలిక సమస్యలను స్వయంగా పరిశీలించానని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో 15 లక్షలు 30 లక్షలు పక్కా గృహాలు నిర్మిస్తున్నామని ఆర్భాటపు ప్రచారాలు చేసి చివరకు లబ్దిదారులను నిండా ముంచేసిందని ఆరోపించారు. ఒక ప్రణాళిక లేకుండా ఒక విజన్ లేకుండా గృహనిర్మాణ పథకం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. ఫలితంగా లబ్దిదారులు తీవ్రంగా నష్ట పోయారని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో అర్హత కలిగిన మిగిలిన ప్రతి పేదవానికి అర్బన్లో 2 సెంట్లు-, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు- చొప్పున నివేశనా స్థలాలు మంజూరు చేసి రూ.2.50 లక్షలు చొప్పున మంజూరు చేస్తుందని తెలిపారు. అదనంగా బీసీలకు,ఎస్సీలకు రూ 50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ 75 వేలు నుంచి రూ 1 లక్ష చొప్పున అదనంగా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారన్నారని తెలిపారు.స్వంతంగా ఇళ్లు నిర్మించుకునే లబ్దిదారులకు రూ.1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. -కై-కలూరు గ్రీన్ విలేజ్లో అసంపూర్తిగా నిలిచి పోయిన ఇళ్లను త్వరితగతిన క్రొత్త కాంట్రాక్టరుతో నిర్మాణాలు పూర్తి చేస్తామని,అందుకు కావాల్సిన నిధులు సమకూరుస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ విలేజ్లో రోడ్లు,విద్యుత్తు,తాగునీరు వంటి ప్రధాన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మంత్రి సారథి స్పష్టం చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో గృహ నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిగిందని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు కూడా ఖచ్చితంగా తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం,అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లే దమ్ము ఒక కూటమి నాయకులకే ఉందని స్పష్టం చేశారు. ఎందుకంటే సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే నని పేర్కొన్నారు. ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు.అలాగే ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అభివృద్ధి జరుగుతోందా లేదా అన్న విషయాలపై బాధ్యతాయుతంగా కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజల వద్దకు వెళ్లి తెలుసుకోవటం గర్వకారణం అన్నారు.గత ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు తప్ప సంక్షేమం,అభివృద్ధి కానరా లేదన్నారు.అలాగే గత ప్రభుత్వంలో దోపిడీలకు, అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షిస్తామని, సంక్షేమ పథకాల అమలుతోపాటు- అక్రమార్కులపై చర్యలు ఉంటాయని ఆమె ఉద్ఘాటించారు.

# జగ్గారెడ్డి కుమార్తె వివాహానికి ఆహ్వానం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం

ఆగస్టు 7వ తేదీన సంగారెడ్డి లోని రామ మందిరంలో నిర్వహించనున్న తమ కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి సతీమణి నిర్మల జయప్రకాష్ రెడ్డి ఆహ్వానించారు ఈ మేరకు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగ్గారెడ్డి సతీమణి శ్రీమతి తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేశారు



# ప్రపంచాన్ని వణికిస్తున్నహెపటైటిస్

## నేడు ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా

న్యూఢిల్లీ,జూలై28(సమయజ్యోతి):

పంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపు కొంటు న్నాము. హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయం (లివర్)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది..కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించి నట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బ తింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్‌లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్‌ల వల్ల కాలేయం కేన్సర్‌కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పు హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ లివర్ క్యాన్సర్‌కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్‌ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్‌బీ), అల్టా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగు పరచడానికి మరియు ప్రపంచ వ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# ఎస్పీ డా.జి.జానకి షర్మిల.. గ్రీవెన్స్ డే

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిర్మల్

నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో సోమవారం ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ డే నిర్వహించారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.



# నేడు ఆన్ లైన్ ద్వారా కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్



సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయి విద్యా ప్రమాణాలు పొందేలా అన్ని పోటీ పరీక్షలో రాణించే విద్యాసంస్థ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటయి పుష్కర కాలంగా విజయవంతంగా కొనసాగుతుంది. సిరిసిల్ల ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయి విద్యాసంస్థలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సిరిసిల్లలో అప్పటి కరీంనగర్ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 2013 సంవత్సరంలో కేంద్రీయ విద్యాలయం కొరకు కృషి చేయగా 2015లో కేవీ మంజూరు అయింది. సిరిసిల్లలోని నేత కార్మికులు ఇతర పరిస్థితుల నేపథ్యంలో పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ, విశేష కృషితో కేవీ వచ్చేలా చేశారు. దీంతో అప్పటి కేంద్ర ప్రభుత్వం సిరిసిల్లలో కేంద్రీయ విద్యాలయాన్ని ఏర్పాటు చేసింది. అలాగే ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు ఒక్కో తరగతిలో 50 సీట్లను కేటాయించింది. దీనికి సంబంధించిన ఉపాధ్యాయులు, సిబ్బంది అవసరమైన ఫర్నిచర్ ను అందించింది. అప్పటి నుంచి కేంద్రీయ విద్యాలయం విజయవంతంగా కొనసాగుతుంది. కేంద్రీయ విద్యాలయ నిర్మాణానికి తంగళ్ళపల్లిలో స్థలం కేటాయించింది. అప్పుడు మంజూరు ఇప్పుడు పూర్తిసిరిసిల్లకు కేటాయించిన కేంద్రీయ విద్యాలయం ప్రస్తుతం తంగళ్ళపల్లి పరిధిలో సొంత భవనం నిర్మాణం పూర్తి చేసుకొని 2025 ఏప్రిల్ నుండి అందుబాటులోకి వచ్చింది. అప్పటి కరీంనగర్ ఎంపీ ప్రత్యేక చొరవ విశేష కృషితోనే సిరిసిల్లకు కేంద్రీయ విద్యాలయం మంజూరైందని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేసుకున్నారు. దాదాపు ఒక బ్యాచ్ విద్యార్థులు బయటికి రానున్నారు.జూలై 29న ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యా శాఖ మంత్రి చేతులమీదుగా ప్రారంభం పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం సిరిసిల్లను ఆన్ లైన్ విధానం ద్వారా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జూలై 29న ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి డాక్టర్ సుకంతా మజుందర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, కేంద్ర విద్యాశాఖ సహాయం మంత్రి (స్వతంత్ర ఇంచార్జి ) జయంత్ చౌదరి లు హాజరుకానున్నారు.

# బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ పట్టణం ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, 22 మంది బాధితులకు సుమారు 13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూనిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోనీ పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు,అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు,పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు,ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తాంఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# ఆలయాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తా: మొహమ్మద్ షబ్బీర్ అలీ

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో

ఆలయాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు, ఆయన నిజామాబాద్ లో సోమవారం జెండా బాలాజీ ఆలయ కమిటీ, శంభుని గుడి ఆలయ కమిటీ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. శ్రీ జెండా బాలాజీ ఆలయ కమిటీ చైర్మన్ గా లవంగ ప్రమోద్ కుమార్, డైరెక్టర్లుగా పాలకొండ నర్సింగరావు, సిరిపురం కిరణ్ కుమార్, వేముల దేవిదాస్, మంత లక్ష్మణ్, పవర్ విజయ, కోరవ రాజ్ కుమార్, శంభుని గుడి ఆలయ కమిటీ చైర్మన్ గా బింగి మధు, డైరెక్టర్లుగా గాజుల కిషోర్, గాండ్ల సంతోష్ కుమార్, కమల్ కిషోర్ దయ్మా, మామిడి శేఖర్, ఉప్పల రమేష్, గోపు రేఖ, శ్రీ సంతోషిమాత సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ గా బొత్కం గంగా కిషన్, డైరెక్టర్లుగా శ్రీ రాం రమేష్ ,గాదె ప్రవీణ్ కుమార్, బాణాల శివ లింగం, కోర్తే శాంతా బాయ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఈ ఆలయాలు ప్రాచీనమైనవి మహిమగల ఆలయాలు. మాకు అభివృద్ధి చేసే అవకాశం కల్పించారని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని, స్వామి వారి కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని, దాన్ని అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోరిన వారి కోరికలు నెరవేరుతాయని, ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నారు. ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ రాజి రెడ్డి, నూడా చైర్మన్ కేశ వేణు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# 10 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ

బాల్కొండ పట్టణంలో సోమవారము మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తౌట్ అరవింద్ ఆధ్వర్యంలో 10 మంది బాధితులకు రెండు లక్షల 18 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. దీనికి సహకరించిన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు షేక్ జావిద్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసరి వివేకానంద్, యూత్ జనరల్ సెక్రెటరీ తేజ, నాయకులు కుందారం శ్రీనివాస్, మొహమ్మద్ యునుస్, విద్యాసాగర్, సంతోష్ గౌడ్, బిట్టు, సయ్యద్ రియాజ్ అలీ, సయ్యద్ మజారుద్దీన్, గోపూ ఉషన్న, గడ్డం రవి, షేరు, ధోన్పాల్ సాయన్న, మెట్టు అశోక్, నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ఉద్యోగాలివ్వడం లేదన్నది అవాస్తవం.

## - డిసిసిబి చైర్మన్ అడ్డి బోజా రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ప్రభుత్వం ఉద్యోగాలివ్వడం లేదన్నది ముమ్మాటికి అవాస్తవమని అబద్ధాలు మాట్లాడితే ప్రజలు అసహ్యించుకుంటారని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు.సోమవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన బీఆర్ఎస్,బీజేపీ లపై విమర్శలు గుప్పించారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు.మీ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో లక్షా 35వేల ప్రభుత్వ ఉద్యోగాలిస్తే కాంగ్రెస్ సర్కార్ కేవలం 18 నెలల్లో 60వేల కు పైగా ఉద్యోగాలిచ్చిందని గుర్తు చేసారు.ప్రైవేట్ లో కూడా ఇప్పటివరకు దాదాపు 2లక్షల 75 వేల ఉద్యోగాలిచ్చిందన్నారు.కేవలం రానున్న స్థానిక ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందేందుకు అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శించారు.ప్రజలెవరూ మీ మాటలు నమ్మేస్థితిలో లేరన్నారు.ఎందుకంటే మీవెంట ఉంది నాయకులు కాని ప్రజలు కాదన్నారు.ఆదిలాబాద్ ఎమ్మెల్యేగా 15ఏళ్లు పాలించిన జోగురామన్న స్వంత ఊర్లో ఒక్కరికన్నా ఇల్లు కట్టించిండా అని ప్రశ్నించారు.కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చారు తప్పితే ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు.తమ ప్రభుత్వం



రికార్డు స్థాయిలో 21వేల కోట్ల రుణ మాఫీ,తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రైతుభరోసా కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయణం,500లకే గ్యాస్ సిలిండర్,రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,పేదలకు ఇందిరమ్మ ఇండ్లు లాంటి ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. మంచిగా పని చేస్తున్న ప్రభుత్వంపై అనవసర అబద్ధాలతో బురద చల్లాలని చూస్తే వచ్చే ఎన్నికల్లో మీకు పుట్టగతులుండవన్నారు.ఇక బీజేపీ ప్రజాప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వ పథకాలను తమవిగా ప్రచారం చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో కేంద్రానికి ఎంత మాత్రం సంబంధం లేదన్నారు.అటు యూరియా విషయంలోనూ బీజేపీ నేతలు ప్రజలను తప్పుతోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని అన్నారు.గ్రామాల్లో యూరియా కొరత ఉంటే బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేను ఎందుకు సరఫరా చేయడం లేదని నిలదీయండని సూచించారు.స్థానిక ఎన్నికల్లో ఓట్ల కోసం బీఆర్ఎస్ బీజేపీ లు చెప్పే చిల్లర మాటలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.అలాంటి పార్టీలకు స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.ఈ మీడియా సమావేశంలో నాయకులు గిమ్మసంతోష్, దేవిదాస్, చారి,సుధాకర్ గౌడ్,ఇర్ఫాన్,పోతారెడ్డి,ఎంఏ షకీల్,రాజేశ్వర్,అశోక్,రాంరెడ్డి,ఖయ్యుం,లతా,శ్రీలేఖ,సోనియా,మంథని తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి :డీఎల్పీవో శివకృష్ణ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డిఎల్పివో శివకృష్ణ మాట్లాడారు. బాల్కొండ మండలంలోని అన్ని గ్రామాలలో సీజనల్ వాదులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామాలలో ఫాగింగ్, స్ప్రే చేసి వర్షపు నీరు నిలిచిన చోట ఆయిల్ బాల్స్ వేయాలన్నారు.అలాగే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల వివరాలను ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. అంతకుముందు బస్సాపూర్ గ్రామంలో గల పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కను నాటారు.సంపద వనాలను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అంగన్వాడి టీచర్ కు సూచించారు. విద్యార్థుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గంగామోహన్ పంచాయతీ కార్యదర్శులు, ఆయా గ్రామాల అంగనవా టీచర్లు సిబ్బంది ఉన్నారు.



# మై గోల్డ్ వర్క్ యాప్ ప్రారంభం

**సమయజ్యోతి న్యూస్ హైదరాబాద్ బ్యూరో**

టీ-హబ్ లో భారతదేశంలోనే మొట్టమొదటి ఆగ్మెంటెడ్ రియాలిటీ (ఏఆర్) ఆధారిత జ్యువెలరీ యాప్ మై గోల్డ్ వర్క్ యాప్ ని సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎండిసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ ప్రారంభించారు.



# బాధితుల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించాలి.

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

### కుటుంబ సమస్యలు,భూ సమస్యలు,పత్రాల ఫోర్జరీ పై అధికంగా ఫిర్యాదులు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజల ఫిర్యాదులకై ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున జిల్లా ఎస్పీకి నేరుగా సమస్యలను విన్నవించుకున్నారు.సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిస్తూ,ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.బాధితులకు సరైన సమయంలో న్యాయం జరిగినప్పుడు పోలీసుల పట్ల గౌరవం నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు.సక్రమమైన విచారణ చేపట్టి సరైన బాధితులకు సరైన న్యాయం చేకూర్చాలని తెలిపారు.ఫిర్యాదుదారులలో ఎక్కువగా భూ సమస్యలతో బాధపడుతున్న వారు,ఫోర్జరీ పత్రాలు,భూములను ఆక్రమించుకోవడం నకిలీ పత్రాలను సృష్టించడం లాంటి సమస్యలు,కుటుంబ సమస్యలు,కోర్టు కేసుల పరిష్కారాలపై నివేదికలను ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ కి సమర్పించి బాధితులు సమస్యలను విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు,ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత,సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.



# బస్సాపూర్ ను సందర్శించిన డీఎల్పీఓ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండలం బస్సాపూర్ గ్రామాన్ని సోమవారం ఆర్మూరు డి ఎల్ పి ఓ శివ కృష్ణ సందర్శించినారు. పాఠశాలలో ఆయన మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని హెచ్ఎం కు, పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అంగన్వాడి కేంద్రంలో, పాఠశాల లో మధ్యాహ్న భోజనం వంటకాలు పరిశీలించారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని జరిపి, గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



# ప్రజావాణిలో 114 దరఖాస్తుల స్వీకరణ.- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

అదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా,అదనపు కలెక్టర్ శ్యామలాదేవి,ట్రెనీ కలెక్టర్ సలోని ఛాబ్రా లు పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా మొత్తం 114 దరఖాస్తులు స్వీకరించగా,భూ సమస్యలు,పెన్షన్లు,విద్యుత్ సమస్యలు,విద్య,వైద్యం తదితర విభాగాలకు సంబంధించినవిగా తెలిపారు.అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి,వాటిని క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ గ్రీవెన్స్ లో ఆర్డీఓ స్రవంతి,ఆయా శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వివిధ పార్టీల నాయకులు బీజేపీ లో చేరిక,ఆహ్వానించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సోమవారం జైనథ్ మండలం ఆనంద్పూర్,సాత్నాల మండలం సాంగ్వి గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యే సమక్షంలో బిజెపిలో చేరారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో,ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.అన్ని రాష్ట్రాలతో సమానంగా తెలంగాణ రాష్ట్రానికి సైతం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.బిజెపిలో పనిచేయడం అంటే దేశ రక్షణ చేయడం అని పేర్కొన్నారు.యువత బిజెపిలో చేరడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.నాయకులు ఏ.సుభాష్,రమేష్ అశోక్ రెడ్డి,విశాల్,రాకేష్ రెడ్డి,రోహిదాస్,సురేష్, లచ్చన,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేస్తున్నాం

## బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు

### రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత

**అమరావతి,జులై28(సమయజ్యోతి):**

బీసీ హాస్టళ్లలో విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేయడంతో పాటు- వారి మధ్య స్నేహ పూర్వక వాతావరణం కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వచ్చే నెల 6, 7, 8 తేదీల్లో మూడ్రోజుల పాటు- బీసీ హాస్టళ్లలో ఫ్రెషర్స్ డే నిర్వహించనున్నట్లు- సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి ఇప్పటికే బీసీ హాస్టళ్లలో అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకుందన్నారు. వచ్చే నెల అయిదో తేదీలోగా అడ్మిషన్లు ముగించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను ఆదేశించామన్నారు. అడ్మిషన్ల ప్రక్రియ పూర్తయిన వెంటనే 6,7,8 తేదీల్లో ఫ్రెషర్స్ డే నిర్వహించాలని నిర్ణయించామన్నారు. అన్ని బీసీ హాస్టళ్లలోనూ ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించినట్లు- తెలిపారు. అన్ని తరగతుల విద్యార్థులతో పాటు- వారి తల్లిదండ్రులు, విద్యా కమిటీ-ల సభ్యులు, ప్రజాప్రతినిధులు ఈ ఫ్రెషర్స్ డే వేడుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారితో పాటు- జిల్లా కలెక్టర్లు, జేసీలు, సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎమ్డీవోలు...ఇలా అన్ని స్థాయి అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొనబోతున్నారన్నారు. కొత్త ప్రాంతం, కొత్త మనుషుల కావడం వల్ల సహజంగానే విద్యార్థులు బిడియం, భయానికి లోనవుతారన్నారు. ఫ్రెషర్స్ డే నిర్వహణ వల్ల విద్యార్థుల మధ్య సుహృద్భావ, స్నేహ పూర్వక వాతావరణం నెలకొంటు-ందన్నారు. కొత్త స్నేహితులతో విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేసి, నూతనోత్సాహం కలిగించడమే ఫ్రెషర్స్ డే లక్ష్యమని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# విఐపిలు శ్రీవారి దర్శనాలు తగ్గించుకోవాలి

## భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**తిరుమల,జులై28(సమయజ్యోతి):**

సామాన్య భక్తుల సౌలభ్యం కోసం వీఐపీలు ఏడాదికి ఒకసారి మాత్రమే తిరుమల శ్రీవారిని దర్శించుకోవాలని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. సోమవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆయనకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా, టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ ఆలయంలో స్వామివారి దర్శనానికి ఉండే స్థలం, సమయం పరిమితంగా ఉండటంతో బయట ఎంత మంచి ఏర్పాట్లు- చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా సామాన్య భక్తులకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో వీఐపీలు ఏడాదికోసారి మాత్రమే పరిమిత సంఖ్యలో కుటు-ంబ సభ్యులను తీసుకువస్తే దేవస్థానం నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటు-ందన్నారు. ప్రజా ప్రతినిధులందరూ భాద్యతతో హుందాగా ఈ సూచనను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, ఆలయ డిప్యూటీ- ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రేమవ్యవహారంలో విషాదం

## అక్కను చంపిన తమ్ముడు

**రంగారెడ్డి,జులై28(సమయజ్యోతి):**

పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టి మందలించిన యువకుడు ఆ అమ్మాయికి తిరిగి ఫోన్ చేయడమే పాపమైంది. నలుగురిలో మన పరువు తీసినవాడు ఫోన్ ఎందుకు చేశాడని ఆగ్రహించిన తమ్ముడు అక్కను హత్య చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్లలో కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన దేశాల రాఘవేందర్ మేస్త్రీ పనులు చేస్తూ కుటు-ంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే రాఘవేందర్ కుమార్తె రుచిత (21) అదే గ్రామానికి చెందిన ఈర్లపల్లి దినేష్ ప్రేమించింది.ఈ విషయమై పంచాయతీ పెట్టి ఇకపై అమ్మాయితో మాట్లాడవద్దని ఒప్పందం చేసుకున్నారు. అయితే రుచితకు దినేష్ ఫోన్ చేసి మాట్లాడుతుండగా గమనించిన ఆమె తమ్ముడు రోహిత్ మన పరువు తీసినవాడితో ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు-చేసుకుంది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన తమ్ముడు అక్క రుచితను చంపి ఉంటాడని మృతురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు

**హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):**

ఎంబీబీఎస్ సీట్ల స్థానికతపై తెలంగాణ హైకోర్టు కీలక తాత్కాలిక తీర్పును ఇచ్చింది. కేఎన్ఆర్యూహెచ్ఎస్ కౌన్సెలింగ్ దరఖాస్తుదారులను స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ఆదేశించింది. తుది తీర్పు వచ్చే వరకు రిజిస్ట్రేషన్లో చేర్చాలని ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు తీర్పుతో సుమారు 100 మంది అభ్యర్థులకు తాత్కాలిక ఊరట లభించింది. జూలై 30వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగియనుండటంతో హైకోర్టు ఈ కీలక తీర్పు నిచ్చింది. శాశ్వత నివాసంతోనూ స్థానికత మంజూరు చేయాలని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది ఇచ్చిన హైకోర్టు ఆర్డర్స్ ఫాలో కావాలని ఆదేశించింది. కాగా, జూలై 15వ తేదీన విడుదలైన ప్రాస్పెక్టస్, నోటిఫికేషన్పై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# ఖాళీగా ఉన్న స్థానాల ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

**అమరావతి,జులై28(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 3 ఎంపీటీ-సీ 2 జడ్పీటీ-సీ, 2 సర్పంచ్ స్థానాల ఎన్నికలకు సోమవారం నోటిఫికేషన్ జారీ అయింది. దీంతో రామకుప్పం, కారంపూడి, విడవలూరు ఎంపీటీ-సీ ఎన్నికలు జరుగుతాయి. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ స్థానాలకు కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇక, ఇదే క్రమంలో కొండపూడి, కడియపులంక గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు కూడా జరుగుతాయి. ఇక, జూలై 30 నుండి ఆగస్టు 1 వరకూ నామినేషన్ల స్వీకరణకు అనుమతిస్తారు. ఆగస్టు 12న ఎంపీటీ-సీ, జడ్పీటీ-సీ ఎన్నికలు జరుగనుండగా, ఆగస్టు 14న ఏపీటీ-సీ, జడ్పీటీ-సీ ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఆగస్టు 10న సర్పంచ్ ఎన్నికలు .. ఉండగా, అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు.

# బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):**

బాలాపూర్ లోని ప్లాస్టిక్ పరిశ్రమలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారు జామున అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. ప్రమాదం జరిగినప్పుడు ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు- సమాచారం. షార్ట్ సర్క్యూట్ తోనే ఈ ప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది భావిస్తున్నారు. ప్లాస్టిక్ పరిశ్రమకావడంతో త్వరగా మంటలు అంటుకున్నాయి.

# గోల్కొండ పరిధిలో చిరుత

## సిసి కెమరాకు చిక్కిన దృశ్యాలు

**హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):**

నగర శివార్లలోని గండిపేట్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు గతవారం రోజులుగా చుక్కలు చూపిస్తున్న చిరుత గోల్కొండ ఆర్మీ పరిధిలోని ఇబ్రహీంబాగ్లో ప్రత్యక్షమయ్యింది. లంగర్హౌజ్-నార్సింగి ప్రధాన రహదారిలో ఆర్మీ సెంటర్ సమీపంలో ఆదివారం రాత్రి చిరుతపులి రోడ్డు దాటుతుండగా గమనించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించగా, సిసి కెమెరాలను పరిశీలించి నిర్ధారణ చేసుకున్న పోలీసులు పరిసర ప్రాంతాలప్రజలను అప్రమత్తం చేశారు. గతవారం రోజులక్రితం మంచిరేవులలో ఓ కొండపై చిరుతపులి కూర్చోగా,సమీపంలోని ఓ విల్లా వాసులు గమనించి ఫోటోలు తీసి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో రంగంలోకి దిగిన అటవీశాఖ అధికారులు గ్రేహౌండ్స్ సమీపంలో 4 బోన్లు, సిసి కెమెరాలను ఏర్పాటు-చేశారు. వారంరోజులుగా పరిసర ప్రాంతాల్లో వెదికినా చిరుతపులి ఆచూకి లభించలేదు. అయితే, ఆదివారం రాత్రి ఇబ్రహీంబాగ్ సమీపంలో ప్రధాన రోడ్డు దాటుతుండగా ప్రయాణికుల కంటబడింది. దీంతో స్థానికప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంచిరేవుల, బైరాగిగూడ, నార్సింగి,ఇబ్రహీంబాగ్ పరిసర ప్రాంతాల్లోనే చిరుతపులి సంచరిస్తున్నట్లు-గా అటవీశాఖ అధికారులు వలవేసి పట్టు-కునేందుకు మరిన్ని బోన్లు ఏర్పాటు-చేస్తున్నారు. పరిసర ప్రాంతాల ప్రజలూ అప్రమత్తంగా ఉండాలని పోలీసులు,అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. చిరుతపులి సంచారం మంచిరేవుల,నార్సింగి వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. మంచిరేవుల సమీపంలో ఉన్న పార్కుసైతం తాళం వేశారు. ఔటర్ సర్వీసు రోడ్డుపై ప్రయాణించాలంటేనే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు

## రఘురామను టార్చర్ చేయడం అతిపెద్ద తప్ప

## హోం మంత్రి అనిత విమర్శలు

**భీమవరం,జులై28(సమయజ్యోతి):**

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. అధికార దుర్వినియోగం చేసి జగన్ అతని గొయ్యి అతనే తవ్వుకున్నారన్నారు. ఎవరిని టచ్ చేయకూడదో జగన్ వాళ్లనే టచ్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత ఎంపీ రఘురామకృష్ణరాజును క్రూరంగా హింసించారని మంత్రి విమర్శించారు. సోమవారం పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఉప్పుటేరు వంతెన వద్ద హోంమంత్రి అనితకు ఏపీ ఐఐసి ఛైర్మన్ మంతెన రామరాజు, కనుమూరి భారత్ ఘన స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. వైఎస్ జగన్ తన గొయ్యి తానే తవ్వుకున్నారు. జగన్ ఎవరిని టచ్ చేయకూడదో వాళ్లనే టచ్ చేశారు. ఎవరైనా ఇది తప్పు అని అడిగితే అది సరిచేసుకోవాలి లేదా ఎక్స్ప్లనేషన్ ఇవ్వాలి. ఈ రెండు కాకుండా నువ్వు అడిగితే కేసు పెడతా, గట్టిగా మాట్లాడితే జైలుకు పంపిస్తా అన్నట్లు- వ్యవహరించారు. సొంత ఎంపీ రఘురామకృష్ణ రాజును క్రూరంగా హింసించారు. రఘురామకృష్ణరాజు కుటుంబ సభ్యులతో మాట్లాడి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మేం ఉన్నాం అని ధైర్యం ఇచ్చారు. ఓటు వేసిన తరువాత ప్రజల పట్ల నాయకుడికి భాధ్యత, జవాబుదారీతనం ఉండాలి. ఈరోజు మేము అంతా జవాబుదారీతనంతో ఉన్నాం. నేను ఓట్లు- అడిగేందుకు రాలేదు. ఆకివీడు ప్రజలకు ఏం కావాల్లో అడిగేందుకు వచ్చా. నా పర్యటనకు చెట్లు- కొట్టాల్సిన పని లేదు, షాపులు కట్టక్కర్లేదు, పరదాలు అవసరం లేదు. నా అజెండా అభివృద్ధి, సంక్షేమే.. పగలు ప్రతీకారాలు కాదని హోంమంత్రి అనిత చెప్పారు.



# మోడీ కాదు...రాహుల్ కన్వర్టెడ్

## కులగణన అంతా తప్పుల తడక

### రాబోయే ఎన్నికల్లో బిసిలకు పెద్దపీట వేస్తాం-మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

**హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):**



మోడీని న్వర్టెడ్ బీసీ అని సఎం రేవంత్ విమర్శలు చేయడంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కన్వర్ట్ అయ్యారు.. మోడీ కాదు అని ఆయన విమర్శించారు. కేసీఆర్ గతంలో ఎంబీసీ చైర్మన్ పెట్టి రూ.1000 కోట్లు-కేటాయిస్తామన్నారు.. కానీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కేసీఆర్.. సమగ్ర కుల సర్వే చేశాడు.. కానీ నివేదిక బయటపెట్టలేదన్నారు. తెలంగాణలో బీసీలు 52 శాతానికి పైగా ఉన్నారని, కులగణన కొన్ని మండలాల్లో జరగనే లేదు.. ఎలా పూర్తిచేశారన్నారు. నిజంగానే రాష్ట్ర ప్రభుత్వం చేస్తే నిజాలు ఎందుకు బయపెట్టడంలేదని, అందుకే కేంద్ర ప్రభుత్వం జన గణనతో పాటు- కుల గణన కూడా చేపట్టనుందన్నారు. అందులో వాస్తవాలు చెప్పి దాని ప్రకారం సంక్షేమ పథకాలు ఇంప్లిమెంట్ చేస్తామని, రాజ్యాంగం మారుస్తారని, ఎస్సీలకు రిజర్వేషన్లు ఎత్తేస్తారని అమిత్ షా మాట్లాడినట్లు- కాంగ్రెస్ సృష్టించిందన్నారు రాంచందర్ రావు. ఈ కేసు సీఎంపైనే ఉందని, రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు ఇచ్చినా ఇవ్వకున్నా.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేస్తామని, 42 శాతం పక్కాగా ఓన్లీ బీసీలకే ఇస్తామన్నారు. కాంగ్రెస్ చెబుతున్నట్లుగా వాటిలో కూడా 10 శాతం ముస్లింలకు ఇవ్వబోమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, బీసీలకు లబ్ధి చేకూర్చేలా కేంద్రం ముందుకు వెళ్తుంటే తమకు నష్టమని భావించి కాంగ్రెస్ దుష్ప్రచారాలకు దిగుతోందని ఆయన మండిపడ్డారు. ఎలక్షన్స్ ముందు సీఎం రేవంత్ ఇచ్చిన స్టేట్ మెంట్లు బయటపెడతాం.. ఆయన ఏం మాట్లాడాడో బయట పెడతామని ఆయన వ్యాఖ్యానించారు. బీసీల సంక్షేమంపై కాంగ్రెస్ చేసేదంతా యాక్టింగే అని, వచ్చేనెల 2వ తేదీన ధర్నా చౌక్ వద్ద బీసీ రిజర్వేషన్లపై మహాధర్నా నిర్వహిస్తున్నా మన్నారు. బీసీల సంక్షేమం గురించి ఆలోచించే పార్టీ బీజేపీ మాత్రమే అని, కాంగ్రెస్ కేవలం ఓట్ల కోసమే ఆలోచిస్తుంది.. కానీ బీజేపీ ప్రజా సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు రాంచందర్ రావు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో బీసీల పాత్ర కీలకం.. వారికి అంతేస్థాయిలో ప్రయారిటీ- ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# దళిత యువకుడి దారుణ హత్య

## ప్రేమ వ్యవహారమే కారణం

**చెన్నై,జులై28(సమయజ్యోతి):**

తమిళనాడులో 27 ఏళ్ల దళిత యువకుడిని దారుణంగా హత్య చేశారు. తూత్తుకుడికి చెందిన కవిన్ తిరునెల్వేలిలోని ఓ ప్రైవేటు- ఆస్పత్రి సమీపంలో హత్యకు గురయ్యాడు. కవిన్ ఒక ఐటీ- సంస్థలో పని చేస్తున్నాడు. అతడు కెటిసి నగర్లోని ఒక ప్రైవేటు- ఆస్పత్రిలో పని చేస్తున్న తన మాజీ స్కూల్ విద్యార్థిని రిలేషన్లో ఉన్నట్లు- సమాచారం. అయితే వీరిద్దరి వివాహానికి అమ్మాయి కుటు-ంబసభ్యులు అంగీకరించలేదు. కానీ, కవిన్ మాత్రం ఆ అమ్మాయినే పెళ్లి చేసుకువాలని పట్టు-దలతో ఉండేవాడు. దీంతో ఆదివారం ఆమెను కలిసేందుకు ఆమె పని చేస్తున్న ఆస్పత్రికి వెళ్లాడు. అక్కడ ఉన్న అమ్మాయి సోదరుడు సుర్జీత్.. కవిన్ని అడ్డుకున్నాడు. దీంతో వీరిద్దరి మధ్య కొంత సేపు వాగ్వాదం జరిగింది. కోపం భరించలేకపోయిన సుర్జీత్.. ఆస్పత్రికి 200 మీటర్ల దూరంలో కవిన్ను కొడవలితో నరికి హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. ఆ తర్వాత పాలయంకొ-ల్ల÷టె పోలీసు స్టేషన్కి వెళ్లి సుర్జీత్ లొంగిపోయాడు. అయితే తమకు న్యాయం జరిగే వరకూ మృతదేహాన్ని తీసుకోమని కెవిన్ కుటు-ంబసభ్యులు ఆందోళన చేశారు. సుర్జీత్తో పాటు- పోలీస్ శాఖలో పని చేస్తున్న అతడి తండ్రి శరవణన్, తల్లి కృష్ణకుమారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని వాళ్లు డిమాండ్ చేస్తున్నారు.

# ఫార్మా భూములపై హామీ

## ఎమ్మెల్యేల మల్రెడ్డి ఇంటిముందు రైతుల ధర్నా

**హైదరాబాద్,జులై28(సమయజ్యోతి):**

ఎన్నికల్లో ఫార్మా భూములపై ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ఇంటిని రైతులు ముట్టడించారు. దిల్షుక్నగర్లోని తిరుమలహిల్స్లోని ఎమ్మెల్యే ఇంటి ముందు యాచారం మండలానికి చెందిన 300 మంది బాధిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ- ఆధ్వర్యంలో ప్లే కార్డులు పట్టు-కుని రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి,ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి వ్యతిరేకంగా పెద్ద నినాదాలు చేస్తూ, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చేవరకు ఇక్కడినుంచి వెళ్లేదిలేదని నిరసనకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ-ని రద్దుచేస్తామని, ఫార్మా బాధిత రైతులకు భూములను తిరిగి ఇస్తామని ఎమ్మెల్యే రంగారెడ్డి హామీ ఇచ్చారని,అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నానేటికి సమస్యలను పరిష్కరించలేదని రైతులు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫార్మాసిటీ-పై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఫార్మాకు ఇవ్వని 2500 ఎకరాల భూమిని తిరిగి రైతుల పేరును ఆన్లైన్లో ఎక్కించాలని డిమాండ్ చేశారు. నిషేధిత జాబితా నుంచి ఈ భూములను వెంటనే తొలగించాలన్నారు. రైతులకు రైతు భరోసా,రైతు బీమా,పంట రుణం,రుణమాఫీలతో పాటు- తమ భూములను అమ్ముకునేం దుకుగాను రిజిస్ట్రేషన్ల పక్రియకు అనుమతించాలని రైతులు డిమాండ్ చేశారు. ఫార్మా వ్యతిరేక పోరాట కమిటీ సమన్వయకర్త కె.సరస్వతి, నాయకులు గణేష్,సామ నిరంజన్, నారాయణ, విష్ణువర్ధన్రెడ్డి, మహిపాల్రెడ్డి,సందీప్రెడ్డి తదితరులతో పాటు- మండలంలోని ఫార్మా బాధిత రైతులు భారీ ఎత్తున ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# ఎపిలో పెట్టుబడులు పెట్టండి

**సింగపూర్తో మాది మూడు దశాబ్దాల అనుబంధం**

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో ప్రథమ స్థానంలో రాష్ట్రం**

**నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు**

**ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్లో సీఎం చంద్రబాబు నాయుడు**

**అమరావతి,జులై28(సమయజ్యోతి):**



ఏపీలో పెట్టబడులు పెట్టండని ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్లో సీఎం చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్లు పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులే లక్ష్యంగా సీఎంచంద్రబాబు నాయుడు, ఏపీ మంత్రి నారా లోకేష్ బృందం రెండు రోజులుగా సింగపూర్ దేశంలో పర్యటిస్తున్నారు. ఈ రెండు రోజుల్లో అనేక కార్యక్రమాల్లో వీరిరువురూ పాల్గొన్నారు. సింగపూర్లోని పలు ప్రాజెక్టులను సందర్శించారు. సింగపూర్ తో ఏపీకి మూడు దశాబ్దాల అనుబంధం ఉందని ఈ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. సింగపూర్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ బృందం.. ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరమ్లో పాల్గొని ప్రసంగించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని, సింగపూర్ ప్రభుత్వంతో 3 దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని చంద్రబాబు తెలిపారు. అమరావతి రూపకల్పన కోసం 2014లో సింగపూర్లో పర్యటించానని ఈ సందర్భంగా చంద్రబాబు ఫోరమ్ కు గుర్తు చేశారు. విశాఖలో నిర్వహించ బోతున్న పెట్టుబడుల సదస్సుకు సన్నాహక సమావేశంగా సింగపూర్ లో ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ ఏడాది నవంబరులో విశాఖ వేదికగా పెట్టుబడుల సదస్సు నిర్వహించనున్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్,ఆటోమొబైల్ ఇంకా అనేక రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై సీఎం ప్రజెంటేషన్ సింగపూర్ ప్రభుత్వంతో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎలాంటి ఉత్తమ విధానాలైనా సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. స్వాతంత్య్రం తర్వాత మన నాయకులు మిళిత, సోషలిస్టు ఆర్థిక విధానాలు అవలంబించారు. 1947లోనే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఇప్పుడు ఎలా ఉండేదో ఆలోచించండి. ఎట్టకేలకు 1991లో ఆర్థిక సంస్కరణల బాట పట్టింది. భారత్ సంస్కరణలు చేపట్టిన 13 ఏళ్లకు చైనా అదే విధానం అవలంబించింది. 2014లో ఏపీ రాజధాని మాస్టర్ ప్లాన్ కోసం ఇక్కడికి వచ్చా. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకే మళ్లీ వచ్చాను. సింగపూర్లో అవినీతి అనేది ఉండదని విన్నాను. నేను తొలిసారి సీఎం అయినప్పుడు హైదరాబాద్లోని ఉప్పల్లో సింగపూర్ టౌన్షిప్ ఏర్పాటు- చేయాలని కోరా. ఇప్పుడు ఏపీలో సింగపూర్ మాదిరిగా నగరాన్ని నిర్మించాలని సంకల్పించా. ఉచితంగా రాజధాని మాస్టర్ప్లాన్ ఇచ్చేందుకు సింగపూర్ ముందుకు వచ్చింది. అభివృద్ధిలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అదే బాటలో ఏపీ కూడా పయనించాల్సి ఉంది. పెట్టు-బడులకు ఇక్కడి పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి. మేం సులభతర వాణిజ్య విధానాలను ప్రోత్సహిస్తున్నాం. ప్రస్తుతం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్పై దృష్టి పెట్టాం. నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐ, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా సదస్సు నిర్వహించనున్నాయి. దీనికి సింగపూర్ ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు.

# పారిశుధ్య పనులకు పెద్దపీట

## సీజనల్ వ్యాధుల నివారణ ముఖ్యం

**విజయవాడ,జూలై28(సమయజ్యోతి):**

ప్రతి ఏటా వానాకాలంలో అంటు వ్యాధులు ప్రబలడం సర్వసాధారణంగా మారింది. చలికాంల వచ్చే సరికి స్వైన్ ఫ్లూ లాంటి వ్యాధులు విజృంభిస్తుంటాయి. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా స్వచ్ఛంగా ఉంచాలని పదేపదే ప్రచారం చేస్తున్నా ప్రజలు పట్టించుకోవడం లేదు. ఎవరికి వారు తమకేంటన్న భావనతో అపరిశుభ్రతకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో గతంలో ప్రజలు డెంగీ, తదితర వైరల్ జ్వరాలతో ఇబ్బందులు పడేవారు. ప్రజల నిర్లక్ష్యం కారణంగా పట్టణ్రాల్లోపారిశుద్యం కరువయ్యింది. చెత్త అవతల పడేస్తే అయిపోతందన్న భవనలో ప్రజలు ఉన్నారు. మురుగునీటి పారుదల సక్రమంగా లేకపోవడం వల్ల అంటువ్యాధులు ప్రజలను తీవ్రంగా భయపెట్టాయి. వర్షాకాలంలో బురదతో పాటు, మంచినీట సమస్య ప్రజలను వెన్నాడుతోంది. ఇకపోతే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని నాయకులు చెపుతున్నా వాస్తవం వేరే రకంగా కనిపిస్తోంది. పారిశుధ్య లేమి కారణంగానే ఇటువంటి వ్యాధులు ప్రబలుతున్న విషయం సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజలు పురపాలకసంస్థపై ధ్వజమెత్తుతున్నారు. అపరిశుభ్రత కారణంగా దోమలు విజృంభించడం, వింతవ్యాధులు విజృంభించడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నది. సీజనల్ వ్యాధుల నివారణ ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమవుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. బహిరంగ ప్రదేశాలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీలు దోమల నివారణతో పాటుగా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో పారిశుధ్య నిర్వహణ పైన దృష్టి సారించి, ప్రభుత్వ ప్రయత్నాలతో కలిసి రావాలి.ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు సొంత ఇళ్లలోని పారిశుద్యం అత్యంత కీలకమైన అంశం. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాల్సి ఉంది. ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యవంతం చేసి, పారిశుధ్య నిర్వహణలో వారిని భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వ అధికారులు, పురపాలక ప్రతినిధులు కృషి చేస్తూనే ఉన్నారు. ఇళ్ళలో పారిశుధ్య నిర్వహణ చేపట్టి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పదేపదే కోరుతున్నారు. ముఖ్యంగా దోమల వృద్ధికి అవకాశం ఉన్న ఉన్న నీటి తొట్లు, నీటి నిలువ ప్రదేశాల్లో నీటిని తొలగించే చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు ఇంటి మూలల్లో ఉన్న ఉపయోగంలో లేని వస్తువులను తీసివేసి, దోమల లార్వా వృద్ధికి అవకాశం లేకుండా చేసే చర్యలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి పారిశుధ్య నిర్వహణ పైన పైన దృష్టి సారించి సీజనల్ వ్యాధుల బారి నుంచి కాపాడుకునే ప్రయత్నం ప్రారంభిం చాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఇళ్ళ ముందు కానీ లేదా ఇంటి లోపల నీటి నిలువ ఉండే ప్రాంతాల్లో నీటిని తొలగించే ప్రయత్నం చేయడం లేదా వాటిపైన నూనెను చల్లడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. దీంతోపాటు ఇళ్లలో ఉన్న పనికిరాని లేదా ఉపయోగం లేని లేని వస్తువులను తొలగించు కోవాలని కోరారు. అప్పుడే సీజనల్ వ్యాధులను రాకుండా నిరోధించగలమని అన్నారు. కాలువల్లో వాడిపడేసిన వ్యర్థాలను, ప్లాస్టిక్‌ను పడేయడం వల్ల కూడా మురికినీరు నిలిచి పోతోంది. దీనికి ప్రజలే బాధ్యత వహించాలి. పారిశుద్యానికి ప్రథమ బాధ్యత తమదే అని గుర్తించాలి.

# జన సురక్ష పథకాలతో సామాన్యులకు భద్రత

## ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్

**విజయవాడ,జులై28(సమయజ్యోతి):**

జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతోందని.. ఈ పథకాలపై అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ ఎ.ఒ.బషీర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఫైనాన్షియల్ సర్వీసెస్ డిపార్టుమెంట్ (డీఎఫ్ఎస్) మార్గదర్శకాలకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా జూలై 1 నుండి సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు- జన సురక్ష ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. ఇందులో భాగంగా సోమవారం గూడవల్లిలో జిల్లా లీడ్ బ్యాంక్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) రీజనల్ హెడ్ ఎంవీ తిలక్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్ ఆర్‌సేతిలో మెగా జన సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ సీవీఎన్ భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లావ్యాప్తంగా అర్హులందరూ పథకాల్లో నమోదు చేసుకునేలా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. పీఎం సురక్ష బీమా యోజన పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత వైకల్యం సంభవించిన సందర్భంలో రూ. రెండు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుంద న్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన, ఉచిత రూపే డెబిట్ కార్డు ప్రయోజనాలు తదితరాలపైనా అవగాహన కల్పించారు. బ్యాంకు మిత్రల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందని తెలిపారు. ఆర్‌బీఐ-ఎఫ్ఐడీడీ ఏపీ రిజియన్ జనరల్ మేనేజర్ ఆర్‌కే మహానా మాట్లాడుతూ బ్యాంక్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు కేవైసీ అప్డేట్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్వర్ణ భారత ట్రస్టు ఈడీ పరదేశి, యూబీఐ డిప్యూటీ- రీజనల్ హెడ్ రవిరాజా, జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక, ఆర్‌సేతి డైరెక్టర్ అమరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు

## వ్యవసాయమంత్రి అచ్చన్నాయుడు

**శ్రీకాకుళం,జూలై28(సమయజ్యోతి):**

ఆరుగాలం శ్రమించే రైతులకు వ్యవసాయాన్ని సులభతరం చేయాలని దేశంలోనే తొలిసారిగా కూటమి ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతులకు డ్రోన్లు అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో సోమవారం వ్యవసాయానికి ఉపయోగించే డ్రోన్ ను ప్రారంభించి, డ్రోన్ పనితీరును పరిశీలించి, నందిగాం మండలం నరేంద్రపురం రైతులకు డ్రోన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ సాగుకు సాంకేతికతను జోడిస్తే కూలీ ఖర్చులు, సమయం ఆదా అవుతుందని అన్నారు. ఒక ఎకరంలో పురుగుమందు పిచికారీ చేయడానికి డ్రోన్ కు ఏడు నిమిషాలు సమయం తీసుకుంటు-ందని చెప్పారు. అదే రైతు భుజాన వేసుకుని స్ప్రే చేయాలంటే రెండు గంటల సమయం తీసుకుంటు-ందని అన్నారు. ప్రతి ఒక్క రైతు కాలానుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ వాడకంతో సాగు ఖర్చు తగ్గి పనులు వేగవంతం అవుతాయని తెలిపారు. పంటల పెరుగుదల , తెగుళ్ల నియంత్రణను పర్యవేక్షించడంతోపాటు- దిగుబడి పెంచడానికి డ్రోన్ లు సహాయపడతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నమో డ్రోన్ దీదీ పథకాన్ని అమలు చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా బ్రౌచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు త్రినాథ స్వామి, జగన్మోహనరావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# పెట్టుబడులు రాకుండా అడ్డుకునే కుట్రలు

## ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి చేసి జగన్ -విపక్షంగా అభివృద్ధిని అడ్డుకుంటున్నసైకోలు

## వైకాపా నేతల తీరుపై మండిపడ్డ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

**అమరావతి,జూలై28(సమయజ్యోతి):**

ఏపీకి పెట్టుబడులు రాకుండా జగన్ అండ్ కో అడ్డుకుంటోందని.. పిల్ల సైకోల విష ప్రచారం శ్రుతి మించుతోందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. ప్రముఖ కంపెనీలు గూగుల్, టీ-సీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు వస్తే.. వాటిపైనా దుష్ప్రచారం చేయడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రాష్ట్ర భవిష్యత్తును ఐదేళ్లు నాశనం చేసిన జగన్.. నేడూ అదే ధోరణిని అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్, సిలికాన్ స్కామ్, శాండ్ స్కామ్, ల్యాండ్ స్కాములు బయట పడటంతో వైకాపా నేతలు రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పూర్తిగా అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకాపా నేతలు తమ కుంభకోణాల బాగోతాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని దుయ్యబట్టారు. ఈసందర్భంగా వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పల్లా శ్రీనివాసరావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పిల్ల వైసీపీ సైకోల విష ప్రచారం సృతి మించుతోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడారు. దెయ్యాల్లా మంచిని జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు బుద్ధి చెప్పినా వారి తీరు మారడం లేదని దుయ్యబట్టారు. నీచ రాకీయాలు, అబద్ధాలతో వైషమ్యాలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి రాక్షస మూకల, సైకో దెయ్యాల కోరలు పీకి పాతాళానికి తొక్కాలని హెచ్చరించారు. అప్పుడే ప్రజలకు మనశ్శాంతి.. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వికసిస్తుందని ఉద్ఘాటించారు. ఏపీలో జరుగుతున్న మంచిని చూసి జీర్ణించుకోలేక గోల చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టు-బడులు, పరిశ్రమలు రాబట్టేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేస్తున్నారని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు విజన్ 2047 లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారని తెలిపారు పల్లా శ్రీనివాసరావు. గత ఐదేళ్లు గుడ్డులా పొదుగులో దాక్కున నేతలు అసలు అభివృద్ధి అంటే ఏంటో తెలియని నేతలు కూడా నేడు రాష్ట్ర అభివృద్ధిపై చీకటి రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాకుండా... ఇవాళ ఉత్తరాంధ్ర అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, పిచ్చి పిచ్చి వాగుడు వాగుతున్నారని ధ్వజమెత్తారు. నాటి వైసీపీ పాలనలో 'ఇప్పుడే పెట్ట గుడ్డుపెట్టింది, పొదగడానికి సమయం పడుతుంది' అంటూ ఒక కోడిగుడ్డు నేత కామెంట్ చేసింది ప్రజలందరికీ తెలుసునని విమర్శించారు. అధికారం ఉన్నప్పుడు ప్రజలకు మంచి చేయడం మరిచి.. నేడు పగిలిన గుడ్డు నుంచి వచ్చిన కోడి పిల్లలా మతిలేకుండా నోరు తెరుస్తున్నారని పల్లా శ్రీనివాసరావు విమర్శించారు.

# గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధ్రప్రదేశ్ భారీ ప్రాజెక్టులు

### సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నాం

### గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులల్లో సహకరించండి

### సింగపూర్ వాణిజ్యమంత్రి టాన్ సీ లాంగ్‌తో చంద్రబాబు చర్చలు

**అమరావతి,జూలై28(సమయజ్యోతి):**

గ్రీన్ ఎనర్జీ రంగంలో ఆంధప్రదేశ్ భారీ ప్రాజెక్టులను చేపట్టిందని ఇందులో సింగపూర్ నుంచి మరింత సహకారాన్ని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటనలో భాగంగా ఆ దేశ వాణిజ్య పరిశ్రమల శాఖలోని మానవ వనరులు, శాస్త్ర సాంకేతిక విభాగం మంత్రి టాన్ సీ లాంగ్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం భేటీ అయ్యింది. అలాగే గ్రీన్ హైడ్రోజన్, ట్రాన్స్ మిషన్ కారిడార్లు, పోర్టులు తదితర రంగాల్లో సింగపూర్ కంపెనీలు భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి కోరారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన అంశంలోనూ సింగపూర్ భాగస్వామ్యం అవసరమని సీఎం చంద్రబాబు అన్నారు. లాజిస్టిక్ రంగంలో సింగపూర్ బలంగా ఉందని.. ప్రస్తుతం ఏపీలోనూ పోర్టుల నిర్మాణం వేగంగా జరుగుతోందని సింగపూర్ మంత్రికి సీఎం చంద్రబాబు వివరించారు. పోర్టులు, లాజిస్టిక్స్ రంగంలో ఉత్తమ విధానాలను అనుసరించటంలో సింగపూర్ ఏపీకి సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. మానవ వనరులు, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, ట్రేడ్ రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. మరోవైపు గత ప్రభుత్వం హయాంలో సింగపూర్ కంపెనీలు ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని పరిష్కరించే అంశంపై సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ తో సీఎం చర్చించారు. గతంలో జరిగిన పొరపాట్లు- పునరావృతం కాకుండా రికార్డులు సరి చేసేందుకే సింగపూర్ వచ్చానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సింగపూర్ పై ఉన్న అభిమానంతో గతంలో హైదరాబాద్‌లో సింగపూర్ టౌన్ షిప్ నిర్మించామని చంద్రబాబు గుర్తు చేశారు. సింగపూర్ ను చూసే గతంలో హైదరాబాద్ లో రాత్రిపూట రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. మరోవైపు ఏపీలో నవంబరు నెలలో జరిగే



భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ను సీఎం ఆహ్వానించారు. ఆంధప్రదేశ్ లో గృహ నిర్మాణం, సబ్ సీ కేబుల్ రంగంలో ఏపీతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సింగపూర్ మంత్రి టాన్ సీ లాంగ్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ రంగంలో సింగపూర్ ఏపీ కలిసి పని చేస్తామని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ, గృహనిర్మాణం లాంటి అంశాల్లో ప్రపంచ బ్యాంకుతో కలిసి పని చేస్తున్నామని సింగపూర్ మంత్రి ఏపీ సీఎంకు వివరించారు. గతంలో హైదరాబాద్ వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిశానని సింగపూర్ మంత్రి నాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సమావేశానికి మంత్రులు నారా లోకేష్, నారాయణ, టీజీ భరత్ సహా ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.


# సింగపూర్‌లో హౌజింగ్ నిర్మాణాల పరిశీలన

## బిడదారి ఎస్టేట్‌ను సదర్శించిన బాబు బృందం

**అమరావతి,జూలై28(సమయజ్యోతి):**

సింగపూర్ పర్యటనలో భాగంగా రెండోరోజు క్షేత్ర స్థాయి పర్యటనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. సోమవారం సింగపూర్‌లో 10 వేల కుటుంబాలు నివాసం ఉండే బిడదారి ఎస్టేట్‌ను సీఎం బృందం సందర్శించింది. ఏపీలో భారీ ఎత్తున అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ దేశంలో అర్బన్ హౌస్ ప్లానింగ్ ఏ విధంగా ఉందనే అంశాన్ని పరిశీలించేందుకు బిడదారి ఎస్టేటును సీఎం చంద్రబాబు సందర్శించారు. సిటీ- ఇన్ ఎ గార్డెన్ పేరుతో ఏర్పాటైన హౌసింగ్ ప్రాజెక్ట్ విశిష్టతలను ముఖ్యమంత్రికి సింగపూర్ అధికారులు వివరించారు. మొత్తం 250 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ హౌసింగ్ ప్రాజెక్టు ప్రాంతంలో సుమారు రెండు గంటల పాటు- సీఎం చంద్రబాబు కాలి నడకన సందర్శించారు. ఈ క్రమంలో ఏపీకి సింగపూర్ దేశానికి ఉన్న అనుబంధాన్ని ఆ దేశ అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణానికి సంబంధించిన ఆలోచనలను వారితో పంచుకున్నారు. కొత్త ఆలోచనలతో, ఆధునిక వసతులతో ఆంధప్రదేశ్ రాజధాని అమరావతి నగరాన్ని నిర్మిస్తున్నామని చంద్రబాబు అన్నారు. ఇందుకోసం ఉత్తమ విధానాలు అనుసరిస్తూ భవిష్యత్ నగరాన్ని తీర్చిదిద్దుతున్నట్టు- చెప్పారు. అమరావతి కోసం సింగపూర్ ప్రభుత్వం ఇప్పటికే మాస్టర్ ప్లాన్ ఇచ్చిందని, రాజధాని నిర్మాణంలో ప్రపంచ బ్యాంకు కూడా భాగస్వామి అవుతోందని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఘటనల కారణంగా సింగపూర్ - ఏపీ ప్రభుత్వాల మధ్య కొంత అంతరం వచ్చిందన్న అంశాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దడంతో పాటు-.. ఉన్న గ్యాప్ ను తగ్గించేందుకు ప్రస్తుతం తాను సింగపూర్ వచ్చానని తెలిపారు. భవిష్యత్‌లోనూ సింగపూర్-ఆంధప్రదేశ్ ప్రభుత్వాల మధ్య సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. బిడదారి ఎస్టేటులో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టిన విధానాన్ని సింగపూర్ అధికారులు చంద్రబాబుకు వివరించారు. చెట్లు- తొలగించకుండా, సహజ నీటి వనరులు దెబ్బతినకుండా... ఇళ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. ప్రకృతితో మమేకమయ్యేలా చేపట్టిన ఈ నిర్మాణాల వల్ల పర్యావరణానికి హాని కలగకుండా చూసుకోవడంతో పాటు-.. ఆహ్లాదాన్ని పంచే విధంగా నిర్మాణాలు చేపట్టామని ఆ దేశ అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. గృహ సముదాయాల నిర్మాణం ఖర్చు ఏ మేరకు ఉందనే అంశం పైనా చంద్రబాబు వారితో చర్చించారు. పట్టణ, నగర ప్రాంతాల్లో అందుబాటు- ధరల్లో ఉండేలా చూడడంతో పాటు-.. నాణ్యమైన నివాస గృహాల నిర్మాణాల చేపట్టామని చంద్రబాబుకు సింగపూర్ అధికారులు చెప్పారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టును సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు తీర్చిదిద్దిన తీరును ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రశంసించారు. సింగపూర్ ప్రభుత్వం చేపట్టిన ఈ హౌసింగ్ ప్రాజెక్టు అన్ని వసతులతో పర్యావరణ హితంగా అద్భుతంగా నిర్మించారని చంద్రబాబు కితాబిచ్చారు. స్మశాన ప్రాంతాన్ని సుందరమైన పార్క్‌గా సింగపూర్ అర్బన్ రీడెవల్పమెంట్ అథారిటీ- మార్చడం ఆకట్టు-కుందని చంద్రబాబు అన్నారు. బిడదారి హౌసింగ్ ప్రాజెక్టు సందర్శన అనంతరం సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు, సింగపూర్ అర్బన్ రీడెవలప్మెంట్ అథారిటీ-, సింగపూర్ కార్పొరేషన్ ఎంటర్ ప్రైజ్ సహా ప్రపంచ బ్యాంకు అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో చేపట్టనున్న అర్బన్ హౌసింగ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ సహకారంపై ఈ భేటీ-లో చర్చించారు. ఏపీలో, అమరావతిలో చేపట్టబోయే హౌసింగ్ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని సింగపూర్ హౌసింగ్ డెవలప్మెంట్ బోర్డు అధికారులను ముఖ్యమంత్రి కోరారు. రాజధాని అమరావతి నిర్మాణంలో అనుసరిస్తున్న విధానాలు, ఆలోచనలు, ప్రణాళికలను వారితో పంచుకున్నారు. బిడదారి ప్రాజెక్టును రూపొందించిన విధానం చాలా గొప్పగా ఉందన్నారు.







# ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

## ఎరువుల దుకాణాలను ఆకస్మికి తనిఖీ చేసిన కలెక్టర్

**విజయవాడ,జులై28(సమయజ్యోతి):**

జిల్లాలో ఖరీఫ్ వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నవేళ సమృద్ధిగా ఎరువులు, పురుగు మందులు ఉన్నాయని.. ప్రస్తుతం 9,976 మెట్రిక్ టన్నుల యూరియా, 2,457 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,157 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 14,197 మెట్రిక్ టన్నుల ఎన్‌పీకే ఇలా మొత్తం దాదాపు 30,332 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎరువులు, పురుగుమందులకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, అన్నదాతలను గందరగోళానికి గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని, దుకాణాల లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ కంచికచర్లలో శ్రీ కనకదుర్గ ఎరువులు, పురుగుమందుల దుకాణం, గోదాముతో పాటు- మన గ్రోమోర్ ఎరువులు, పురుగుమందుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌తో పాటు- ఫిజికల్ స్టాటస్‌ను ఆన్‌లైన్ రికార్డులతో సరిపోల్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ఎరువుల సరఫరాపై అప్రమత్తంగా ఉన్నామని, క్షేత్రస్థాయిలో ఆర్‌డీవోలు, తహసీల్దార్లు తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. కృత్రిమ కొరతను సృష్టించడం, ఎరువులను అధిక ధరలకు అమ్మడం, అడిగిన ఎరువును కాకుండా వేరే ఎరువును ఇవ్వడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని, ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులూ రాలేదని, ఒకవేళ రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే సహించేది లేదని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. ఎరువులు, పురుగు మందులపై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు కలెక్టరేట్‌లో 91549 70454 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని తెలిపారు.

# ఫిడే మహిళల ప్రపంచకప్ విజేతగా దివ్య దేశ్‌ముఖ్



## ఫైనల్లో కోనేరు హంపి ఓటమి

ప్రపంచ మహిళల చెస్ చాంపియన్ గా దివ్య దేశ్ ముఖ్ విజయం సాధించారు. టైబ్రేక్ కు దారి తీసిన ఫైనల్లో దివ్య .. కోనేరు హంపీని ఓడించారు. దివ్య దేశ్ ముఖ్ వయసు 19 ఏళ్లు మాత్రమే. చిన్న వయసులోనే ప్రపంచ కప్ టైటిల్ సాధించి రికార్డు సృష్టించారు. ఫైన్‌లో హంపి తీవ్రంగా పోరాడింది, కానీ దివ్య దేశ్‌ముఖ్ తన కొత్త తరహా ఆటతో హంపీని ఓడించింది. ఫైనల్‌లో గెలవడం ద్వారా దివ్య గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను డైరెక్ట్ గా సాధించేసినట్లయింది. గ్రాండ్‌మాస్టర్ టైటిల్‌ను సాధించడానికి, ఒక ఆటగాడు మూడు %+వీ% నార్మ్‌లను, 2500 రేటింగ్‌ను సాధించాలి. దివ్య ఫిడే మహిళల వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా డైరెక్ట్ టైటిల్ సాధించారు.ఇది ఆమెను కొనేరు హంపీ, హరిక ద్రోణవల్లి, ఆర్. వైశాలి తర్వాత భారతదేశం నాల్గవ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచేలా చేస్తుంది. ఫిడే నిబంధనల ప్రకారం మూడు నార్మ్‌లు , 2500 రేటింగ్ అవసరాన్ని దాటవేస్తుంది. దివ్య ఆక్రమణాత్మక , టాక్టికల్ చెస్ ఆడటంలో మంచి నైపుణ్యం సాధించారు. 19 సంవత్సరాల వయస్సులో, దివ్య తన ఆటలో అసాధారణమైన పరిపక్వతను ప్రదర్శిస్తున్నారని చెస్ ప్లేయర్లు ప్రశంసిస్తున్నారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ కు చెందిన దివ్యా దేశ్ ముఖ్ 2021లో భారతదేశం 21వ మహిళా గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచారు. ఇంటర్నేషనల్ మాస్టర్ టైటిల్‌ను గతంలోనే పొందారు. 2025 ఫిడే మహిళల వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ద్వారా ఆమె మొదటి గ్రాండ్‌మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇప్పుడు టైటిల్ కూడా సాధించి తిరుగులేని భవిష్యత్ ఉందని నిరూపించింది. దివ్య దేశ్‌ముఖ్ అనేక అంతర్జాతీయ జాతీయ టోర్నమెంట్లలో అద్భుతమైన ప్రతిభ చూపింది. జూన్ 2024లో, దివ్య 18 సంవత్సరాల వయస్సులో వరల్డ్ జూనియర్ గర్ల్స్ టైటిల్‌ను గెలుచుకుంది, కొనేరు హంపీ (2001), హరిక ద్రోణవల్లి (2008), సౌమ్య స్వామినాథన్ (2009) తర్వాత ఈ టైటిల్ గెలిచిన నాల్గవ భారతీయ చెస్ ప్లేయర్ గా నిలిచారు. కోనేరు హంపితో పోలిస్తే దివ్య దేశ్‌ముఖ్ పెద్దగా అనుభవం లేని క్రీడాకారిణి. నాగపుర్‌కు చెందిన దివ్య, సీనియర్ విభాగంలో ఆడిన టోర్నీలు కూడా తక్కువగానే ఉన్నాయి. ఈ టోర్నీ ఫైనల్స్ ముందు వరకు గ్రాండ్‌మాస్టర్ హోదా కూడా అందుకోలేదు. 2021లో ఇంటర్నేషనల్ మాస్టర్ హోదాను పొందింది దివ్య. ఆ తర్వాత 2023లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచింది. ఒలింపియాడ్‌లో మూడు పసిడి పతకాలు కూడా దివ్య ఖాతాలో ఉన్నాయి. గతేడాది తొలిసారి 2500 ఎలో రేటింగ్‌ను అందుకుంది. దూకుడైన ఆటతో గ్రాండ్‌మాస్టర్లను కంగుతినిపిస్తోంది. తాజాగా ప్రపంచకప్‌లో తనకన్నా మెరుగైన రేటింగ్ ఉన్న ద్రోణవల్లి హారిక (క్వార్టర్‌ఫైనల్), జు జినర్ (ప్రిక్వార్టర్స్)పై నెగ్గడమే ఇందుకు ఉదాహరణ. సెమీస్‌లో మాజీ ప్రపంచ ఛాంపియన్ జాగ్‌యిపై గెలవడం ఆమెను మరో మెట్టు ఎక్కించింది. ఇక మహిళల ప్రపంచ ఛాంపియన్?గా నిలిచిన దివ్య దేశ్?ముఖ్?ను విశ్వనాథన్ ఆనంద్ అభినందిస్తూ ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇది ఉత్కంఠ భరితమైన పోరుని, కోనేరు హంపి కూడా మంచి ఆటతీరు పోరాటస్ఫూర్తిని కనబర్చారని తెలిపారు. భారత చదరంగానికి ఇది సంబరాలను తెచ్చిన విజయం ఇది అంటూ రాసుకొచ్చారు.

# ఇంగ్లాండ్‌తో ఐదో టెస్టుకు రిషభ్ పంత్ దూరం



మాంచెస్టర్ వేదికగా జరిగిన్న నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ గాయపడిన టీమ్?ఇండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఐదో టెస్టుకు దూరమయ్యాడు. ఆ విషయాన్ని బీసీసీఐ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. తన కుడి కాలుకు ఫ్యాక్చర్ కావడం వల్లే ఐదో టెస్టులో పంత్ ఆడడం లేదని వెల్లడించింది. అతడి స్థానంలో తమిళనాడు వికెట్ కీపర్ బ్యాటర్ జగదీశన్‌ను ఎంపిక చేసినట్లు తెలిపింది.అయితే నాలుగో టెస్టులో తొలి రోజు బ్యాటింగ్ చేస్తుండగా రిషభ్ గాయపడ్డాడు. క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ చేసేందుకు ప్రయత్నించగా, బంతి నేరుగా పాదానికి బలంగా తగిలింది. దీంతో స్టేడియంలోనే బాధతో పంత్ విలవిలలాడాడు. 37 పరుగుల వద్ద రిటైర్డ్ హర్ట్ అయ్యాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. నాలుగో టెస్ట్?కు దూరమవుతాడని అంతా అనుకున్నారు.కానీ గాయం వేధిస్తున్నప్పటికీ రెండో రోజు బరిలోకి దిగాడు. హాఫ్ సెంచరీ (54) బాదాడు. అయితే గాయం వల్ల పంత్ కీపింగ్ చేయలేదు. అతడికి సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ధ్రువ్‌జురెల్ వికెట్? కీపింగ్ చేశాడు. నాలుగో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో కూడా రిషభ్ బ్యాటింగ్‌కు దిగలేదు. గాయం పెద్దది కావడంతో అతడు మ్యాచ్ నుంచి వైదొలిగినట్లు బీసీసీఐ పేర్కొంది.బీసీసీఐ మెడికల్ టీమ్ పంత్ ఆరోగ్య పురోగతిని నిరంతం పర్యవేక్షిస్తూనే ఉందని కార్యదర్శి దేవజిత్ సైకియా తెలిపారు. అతడు తొందరగా జట్టులోకి రావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఐదు టెస్ట్?కు పంత్ దూరమవ్వడంపై కోచ్ గౌతమ్ గౌంభీర్ స్పందించాడు. కాలికి గాయంతోనే పంత్ బ్యాటింగ్ చేశాడని, అతణ్ని ఎంత పొగిడినా తక్కువేనని అన్నాడు.రాబోయే తరాలు ఇలాంటి ఇన్నింగ్స్‌ల గురించి చర్చించుకుంటాయని పేర్కొన్నాడు. పంత్ మంచి ఫామ్‌లో ఉన్న సమయంలో ఇలా గాయపపడం చాలా దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. అతడు తొందరగా కోలుకొని త్వరగా జట్టులోకి చేరతాడని ఆశిస్తున్నానని, టెస్టు క్రికెట్‌లో రిషబ్ చాలా విలువైన ఆటగాడంటూ మ్యాచ్ అయ్యాక గంభీర్ మాట్లాడాడురు.కాగా, మాంచెస్టర్‌లో జరిగిన నాలుగో టెస్టు డ్రాగా ముగిసింది. రవీంద్ర జడేజా (107లి), వాషింగ్టన్ సుందర్ (101లి) అసాధారణ ఆటతో మ్యాచ్‌ను డ్రాగా ముగిసేలా చేసారు. అంతకుముందు శుభ్‌మన్ గిల్ (103) శతకం బాదేశాడు. కేఎల్ రాహుల్ (90) త్రుటిలో సెంచరీ చేసే అవకాశాన్ని కోల్పోయాడు. అయితే నాలుగో మ్యాచ్ డ్రాతో ప్రస్తుతం 2–1 తేడాతో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉంది. ఐదో టెస్టు ఈనెల 31న లండన్‌లోని ఓవల్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సిరీస్ 2–2 తేడాతో ముగియనుంది.



## సెహ్వాగ్‌ను అధిగమించి కేఎల్ రాహుల్ కొత్త రికార్డు

భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాల్గవ టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున శుభ్‌మన్ గిల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా సెంచరీలతో మెరిశారు. అయితే, కేఎల్ రాహుల్ మాత్రం నర్వస్ 90స్ కు బలయ్యాడు. దాదాపు 8 ఏళ్ల తర్వాత రాహుల్ టెస్ట్ క్రికెట్‌లో 90 పరుగుల వద్ద ఔటవడం ఇదే తొలిసారి. అయినప్పటికీ, ఈ ఇన్నింగ్స్‌లో అతను చాలా రికార్డులను తన పేరు మీద రాసుకున్నాడు.క్రికెట్‌లో 'నర్వస్ 90స్' అంటే, ఒక బ్యాట్స్‌మెన్ 90 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసి, సెంచరీకి చేరువలో ఔటవడాన్ని సూచిస్తుంది. ఆదివారం ఇంగ్లాండ్‌తో జరిగిన నాలుగో టెస్ట్ ఐదవ రోజున, రాహుల్ 90 పరుగుల వద్ద బెన్ స్టోక్స్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔటయ్యాడు. దీనికి ముందు అతను 8 ఏళ్ల క్రితం 90 పరుగుల వద్ద ఔటయ్యాడు. 2017 మార్చిలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో ఇది జరిగింది.ఆదివారం కేఎల్ రాహుల్ ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో తన మూడో సెంచరీని కోల్పోయాడు. అతను మొదటి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో, మూడో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో సెంచరీ సాధించాడు. ఇప్పటివరకు ఆడిన 4 మ్యాచ్‌లలో అతను 511 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ టెస్ట్ సిరీస్‌లో 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం తన కెరీర్‌లో ఇదే మొదటిసారి.కేఎల్ రాహుల్ సేనా దేశాలైన దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఓపెనర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించాడు. రాహుల్ ఇప్పుడు ఈ దేశాలలో ఆడిన 48 ఇన్నింగ్స్‌లలో 1782 పరుగులు చేశాడు. ఈ సమయంలో రాహుల్ 6 సెంచరీలు, 6 హాఫ్ సెంచరీలు సాధించాడు. సెహ్వాగ్ సేనా దేశాలలో 1574 పరుగులు చేశాడు.శుభ్‌మన్ గిల్?తో కలిసి కేఎల్ రాహుల్ మూడో వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో వారు 417 బంతులు ఎదుర్కొన్నారు. ఇంగ్లాండ్‌లో ఒక భాగస్వామ్యంలో అత్యధిక బంతులు ఎదుర్కొన్న రికార్డు ఇది. ఇంతకు ముందు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్, సంజయ్ మంజ్రేకర్?ల పేరు మీద ఉంది. వారు 2002లో లీడ్స్ టెస్ట్‌లో 405 బంతులు ఎదుర్కొని 170 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు.ఇది కాకుండా శుభ్‌మన్ గిల్, రాహుల్ కలిసి మరో కొత్త రికార్డును సృష్టించారు. ఈ సిరీస్‌లో ఇద్దరూ 500 కంటే ఎక్కువ పరుగులు చేశారు. ఒక టెస్ట్ సిరీస్‌లో భారత్ తరఫున ఇద్దరు బ్యాట్స్‌మెన్‌లు 500 కంటే ఎక్కువ పరుగులు చేయడం ఇది రెండోసారి. దీనికి ముందు 54 ఏళ్ల క్రితం సునీల్ గవాస్కర్(774 పరుగులు), దిలీప్ సర్దేశాయ్(642 పరుగులు) వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్‌లో ఈ ఘనత సాధించారు.

# మాంచెస్టర్ టెస్టులో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన టీమిండియా



భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య మాంచెస్టర్ లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన నాలుగో టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్‌లో రెండు రోజుల ముందు భారత జట్టు ఓటమి ఖాయమనిపించింది. సిరీస్ 3–1 అవుతుందని మ్యాచ్ చేజారిపోతున్నట్లు కనిపించింది. కానీ భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ బ్యాట్స్‌మెన్ కెఎల్ రాహుల్, ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. అంతా అనుకున్నట్లుగానే చాలా కాలం కిందటి నాటింగ్ హాట్ టెస్టు స్ఫూర్తిని మళ్లీ ప్రదర్శించారు. దాంతో ఓడిపోయే మ్యాచ్‌ను టీమ్ ఇండియా డ్రాగా ముగించింది. నాలుగో టెస్టులో భారత్ ఓటమి గండం గట్టెక్కి సగర్వంగా నిలిచిందంటే ఆ నలుగురే కారణం. టాస్ గెలిచిన ఇంగ్లాండ్ మొదట బౌలింగ్ ఎంచుకుంది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ అర్ధ సెంచరీలతో 358 పరుగులకు ఆలౌటైంది. మొదటి ఇన్నింగ్స్‌లో కెఎల్ రాహుల్ కూడా 46 పరుగులు సాధించాడు. లోయర్ ఆర్డర్ కాస్త పోరాడటంతో భారత్ 300 స్కోర్ చేయగలిగింది.ఓపెనింగ్ బ్యాటర్లు బెన్ డకెట్ 94 పరుగులు, జాక్ క్రాలీ 84 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు చేసింది. ఆ తర్వాత జో రూట్ 150 పరుగులు, కెప్టెన్ బెన్ స్టోక్స్ 141 పరుగులతో శతకాలు చేయడంతో ఇంగ్లాండ్ రెండో ఇన్నింగ్స్ అవసరమా అనే స్థితికి చేరుకుంది. ఇంగ్లాండ్ మూడో రోజు, నాలుగోరోజు ఆటలో 669 పరుగులకు ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్ లో ఏకంగా 311 పరుగుల ఆధిక్యాన్ని ఇంగ్లాండ్ సాధించింది.నాలుగో రోజు ఆటలో భారత్ ఓడిపోవడం ఖాయమని అంతా అనుకున్నారు. టీమిండియా ఒక్క పరుగు కూడా చేయకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ ఖాతా తెరవకుండానే క్రిస్ వోక్స్ బౌలింగ్ లో పెవిలియన్ చేరారు. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్ అవుట్ కావడంతో భారత్ 311 పరుగుల స్కోరు చేస్తుందా అనిపించింది. ఒకవేళ ఈ స్కోర్ చేసినా రెండో ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ చేయడానికి స్కోరు కూడా లేదు. జైస్వాల్, సాయి సుదర్శన్ అవుటయ్యాక కెప్టెన్ శుభ్‌మన్ గిల్, కెఎల్ రాహుల్ మరో వికెట్ పడకుండా అడ్డు గోడలా నిలబడ్డారు. మరోవైపు పరుగులు చేస్తూ ఇన్నింగ్స్ నిలబెట్టారు. నాల్గవ రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ ఆధిక్యం కేవలం 137 పరుగులకు పరిమితం చేశారు. ఇంగ్లండ్ గెలవాలంటే చివరి రోజు 8 వికెట్లు తీయాలి. వాస్తవానికి అది పెద్ద విషయం కాదు. కానీ గిల్ సెంచరీ, రాహుల్ 90 స్కోరుతో భారత్ కొంచెం పటిష్టంగా కనిపించింది. అదే ఊపుతో వికెట్లు ఇవ్వకుండా మ్యాచ్ ను డ్రా చేసే దిశగా బ్యాటింగ్ చేశారు. .మ్యాచ్ ఐదవ రోజున కెఎల్ రాహుల్ 90 పరుగులకు అవుట్ అయ్యాడు. తర్వాత సెంచరీ హీరో గిల్ 103 పరుగుల వద్ద ఔటయ్యాడు. గాయంతో ఉన్న పంత్ బదులుగా వాషింగ్టన్ సుందర్ క్రీజులోకి వచ్చాడు. రవీంద్ర జడేజా, సుందర్ ఏమాత్రం తడబాటుకు లోనుకాకుండా తీవ్ర ఒత్తిడిలో బ్యాటింగ్ కొనసాగించారు. రవీంద్ర జడేజా 107 పరుగులు, సుందర్ 101 పరుగులతో నాటౌట్ గా నిలిచారు. ఇంగ్లాండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొని ఓడిపోయే మ్యాచ్ డ్రా చేశారు. మూడో టెస్టులో విజయానికి చేరువైన సమయంలో భారత్ ఆలౌటైంది. ఈసారి అలాంటి తప్పిదాలు చేయకుండా వికెట్లు కాపాడుకుంటూ పరుగులు సాధించారు. వీరి సెంచరీలు అడ్డుకునేందుకు చివర్లో బెన్ స్టోక్స్ షేక్ హ్యాండ్ ఇచ్చినా డ్రా చేసుకోవడానికి జడేజా, సుందర్ నిరాకరించారు. స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసి టెస్టు మ్యాచ్ ను వీక్షించేలా చేశారు.



# నేనే కెప్టెన్‌గా ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడిని

## మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం

ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్‌పై టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆదివారం ముగిసిన నాలుగో టెస్ట్ చివర్లో బెన్ స్టోక్స్ వ్యవహరించిన తీరుపై అశ్విన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఈ ప్రవర్తన సరికాదని మండిపడ్డాడు. తానే టీమిండియా కెప్టెన్‌గా ఉండి ఉంటే బెన్ స్టోక్స్ తిక్క కుదుర్చేవాడినని తెలిపాడు. డ్రాకు అస్సలు ఒప్పుకోకపోయేవాడినని, ఆఖరి 15 ఓవర్లు కూడా ఆడించేవాడినని తెలిపాడు. ఈ మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా అసాధారణ ప్రదర్శనతో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది.అద్వితీయమైన బ్యాటింగ్‌తో రాణించిన జడేజా, సుందర్‌ల సెంచరీలను అడ్డుకోవాలనే దురుద్దేశంతో బెన్ స్టోక్స్ నిర్ణీత సమయం కన్నా ముందే డ్రాకు ప్రతిపాదించాడు. అయితే ఈ విజ్ఞప్తికి భారత ఆటగాళ్లు నిరాకరించారు. దాంతో సహనం కోల్పోయిన బెన్ స్టోక్స్.. భారత ఆటగాళ్లను అవమానపర్చేలా మాట్లాడాడు. హ్యారీ బ్రూక్, బెన్ డకెట్ బౌలింగ్‌లో సెంచరీలు చేస్తారా? అని హేళన చేశాడు. ఈ మాటలు స్టంప్ మైక్‌లో రికార్డ్ అయ్యాయి. ఇంత హేళన చేసినా.. సహనం కోల్పోని జడేజా.. డ్రా అనేది తమ చేతుల్లో లేదని చెప్పాడు. ఇద్దరు సెంచరీలు పూర్తి చేసుకున్న అనంతరం భారత్‌కు డ్రాకు అంగీకరించడంతో మ్యాచ్ ముగిసింది. అయితే జడేజాపై కోపంతో బెన్ స్టోక్స్ అతనికి షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. అసహనం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెళ్లిపోయాడు. బెన్ స్టోక్స్ తీరుపై ఓ జర్నలిస్ట్‌తో మాట్లాడిన అశ్విన్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.'ద్వంద వైఖరి అనే పదాన్ని ఎప్పుడైనా విన్నారా? ఆ పదం అర్థం కావాలంటే నాలుగో టెస్ట్ ఆఖరి పది నిమిషాల ఆటను చూడాలి. ఇంగ్లండ్‌కు నిరాశ ఎదురైందని, భారత్‌కు అలాంటి ఫిలింగే కలగాలని కోరుకోవడం ఏంటి? హ్యారీ బ్రూక్ బౌలింగ్‌లో సెంచరీ చేస్తావా? అని స్టోక్స్ అన్నాడు. అసలు హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ ఎవడు చేయించమన్నాడు. స్టీవ్ హర్మిసన్, ఆండ్రూ ఫ్లింటాఫ్‌ను తీసుకొచ్చి వేయించు. ఎవరు వద్దన్నారు? హ్యారీ బ్రూక్‌తో బౌలింగ్ చేయించడం మీ తప్పు. భారత్‌ది కాదు.

# హరిహరవీరమల్లులో కొన్ని సీన్ల తొలగింపు

దాదాపు అయిదేళ్ల చిత్రీకరణ తర్వాత.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన.. 'హరిహర వీరమల్లు' భారీ అంచనాల మధ్య ఈనెల 24న థియేటర్లలో విడుదలైంది. ఈ పాన్ఇండియా మూవీ ఇప్పటివరకు దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సుమారు రూ.75 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాల్లో వీఎఫ్ఎక్స్ ఎఫెక్ట్‌లు సరిగా లేవని సోషల్ మీడియా వేదికగా చర్చ జరుగుతోంది. వీటిని పరిగణనలోకి తీసుకున్న ఆ చిత్ర బృందం అలాంటి కొన్ని సీన్లను సినిమాలోంచి తొలగించింది. హీరో, అతడి అనుచరులు కొండ అంచున గుర్రాలపై స్వారీ చేసే సీన్‌ను కుదించారు. అలాగే జెండా సన్నివేశాన్ని పూర్తిగా తొలగించారు. పవన్ బాణాలు సంధించే యాక్షన్ సీన్‌లో చిన్నచిన్న మార్పులు చేశారు. క్లైమాక్స్ నిడివి కూడా బాగా తగ్గింది. ఇలా మొత్తంగా 10 నుంచి 15 నిముషాల ఫుటేజీని సినిమా నుంచి తొలగించారు. ప్రస్తుతం థియేటర్లలో ఈ సవరించిన వెర్షనే ప్రదర్శితమవుతోంది. అయితే ఈ సన్నివేశాల తొలగింపు గురించి చిత్రబృందం ఎలాంటి ప్రకటనా చేయలేదు.



# ఇళయారాజాకు సుప్రీంలో చుక్కెదురు



దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజాకు సుప్రీంకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు చెందిన 500కు పైగా పాటల కాపీరైట్ వివాదాన్ని బాంబే హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరిం చింది. ఈ కేసును విచారించిన ధర్మాసనంలో ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌తో పాటు జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్.వి. అంజరియా ఉన్నారు. విచారణ అనంతరం వారు పిటిషన్‌లో ప్రస్తావించిన కారణాలు సరిపోవని తేల్చారు. ఇళయరాజా పేరుతో బాణీలు వెలువడిన అనేక సినిమాల మ్యూజిక్ హక్కులపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు కొనసాగు తూనే ఉన్నాయి. తాజాగా ఆయన ఈ వివాదాన్ని తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో పరిష్కరించుకోవాలని భావించి మద్రాస్ హైకోర్టుకు కేసును బదిలీ చేయాలంటూ కోరారు. అయితే, సుప్రీంకోర్టు మాత్రం ఈ అభ్యర్థనను అంగీకరించలేదు. దీంతో ఇళయరాజా అభిమానుల్లో ఈ నిర్ణయం నిరాశను కలిగించినప్పటికీ, ఆయన తుది న్యాయపోరాటం ఎలా మలుపుతీసుకుంటుందో చూడాల్సి ఉంది.

# విఎఫెక్స్ పనుల్లో విశ్వంభర

## సెప్టెంబర్‌కు విడుదల అనుమానమే?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా యంగ్ దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న సోషియో ఫాంటాషి సినిమా 'విశ్వంభర'. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. వంశి ప్రమోద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. అనుకోని కారణాల వలన షూటింగ్ డిలే అవుతూ వస్తున్న ఈ సినిమా స్పెషల్ సాంగ్ షూటింగ్ ను ఇటీవల ఫినిష్ చేసారు. మౌని రేయ్ చిరు సరసన స్టెప్పులేస్తోంది. దాంతో షూటింగ్ మొత్తం పూర్తిఅయింది. ఎప్పుడో విడుదల కావాల్సిన విశ్వంభర విఎఫెక్స్ వర్క్ కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. విశ్వంభర రిలీజ్ కు వచ్చిన నెగిటివ్ కామెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని రీ వర్క్ చేస్తున్నారు. దాదాపు రూ. 75 కోట్లు- విఎఫెక్స్ కోసం ఖర్చు పెడుతోంది. ఇదిలా ఉండగా విఎఫెక్స్ వర్క్ ఆగస్టు చివరి నాటికి ఫినిష్ అవుతుందని సెప్టెంబర్ 25 న విశ్వంభర రిలీజ్ అని టాలీవుడ్ లో వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ ఇప్పటికే అదే డేట్ కు బాలయ్య -బోయపాటిల అఖండ 2, పవర్ స్టార్ క్షప రెడీ గా ఉన్నాయి. దాంతో ఆ రెండు సినిమాలతో పోటీ- ఎందుకు అందుకున్నారో ఏమో విశ్వంభరను మరోసారి వాయిదా వేసేందుకు రెడీ అయ్యారు. విశ్వంభర సెప్టెంబర్ రేస్ నుండి తప్పకుని డిసెంబరుకు వెళ్తోంది. రాజాసాబ్ సంక్రాంతికి వెళ్లే అవకాశం ఉంది.



# మాస్ ఎమోషనల్ డ్రామాగా పెద్ది

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్నతాజా చిత్రం 'పెద్ది' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత 'గేమ్ ఛేంజర్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చరణ్ ఈ చిత్రంతో నిరాశపరిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ ఫెయిల్యూర్‌ను మరిచిపోయేలా, ఓ మాస్ ఎమోషనల్ డ్రామాతో వస్తున్నాడు చరణ్. రంగస్థలం తర్వాత రామ్ చరణ్ కోసం మరో డెప్త్ ఉన్న క్యారెక్టర్ డిజైన్ చేసిన దర్శకుడు బుచ్చిబాబు పెద్ది సినిమాను స్పోర్ట్స్ డ్రామాగా రూపొందిస్తున్నారు. క్రికెట్, కబడ్డీ, కుస్తీ వంటి స్థానిక ఆటల నేపథ్యంలో సినిమా సాగనుందని సమాచారం. చరణ్ ఇందులో 'ఆట కూలీ' పాత్రలో కనిపించనున్నట్టు టాక్. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. చరణ్ గెటప్ కూడా మరీ డిఫరెంట్‌గా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవల రామ్ చరణ్ న్యూ బల్కీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను ఆగస్టు 25, 2025, వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నారట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. గ్లింప్స్ మూవీపై అంచనాలు పీక్స్‌కి తీసుకెళ్లగా, ఇప్పుడు ఏఆర్ రెహమాన్ సంగీత సారథ్యంలో రూపొందుతున్న సాంగ్స్ అభిమానులకి పూనకాలు తెప్పించడం గ్యారెంటీ- అంటున్నారు. పెద్ది' సినిమాను మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సినిమా స్కేల్, టెక్నికల్ టీమ్, నటీనటుల ఎంపిక అన్నీ చూస్తే ఇది రామ్ చరణ్ కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలవబోతుందని అభిమానులు నమ్ముతున్నారు.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా సాగుతోంది. ఇటీవల రామ్ చరణ్ జిమ్ లుక్ ఒకటి వైరల్ కాగా, అది చూసిన ఫ్యాన్స్ పిచ్చెక్కిపోయారు. అచ్చం హాలీవుడ్ హీరోలా ఉన్నాడంటూ కామెంట్స్ చేశారు.

# అమెజాన్‌లో 8నుంచి అరేబియా కడలి స్ట్రీమింగ్

సత్యదేవ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'అరేబియా కడలి' ఓటిటి వేదికగా విడుదలవుతోంది.


సూర్యకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీకి స్టార్ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దీనికి రైటర్‌గా పని చేయడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరించారు. దీంతో ఈ సిరీస్‌పై ఆసక్తి నెలకొంది. అమెజాన్‌లో ఆగస్టు 8 నుంచి అందుబాటులోకి రానున్నట్లు- తెలిపింది. తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానున్నట్లు- అమెజాన్ ప్రైమ్ తెలిపింది. 'కాలానికి అందరూ సమానమే. అందరూ ఒడుదొడుకులను ఎదుర్కోవాల్సిందే' అంటూ పోస్టర్‌ను పంచుకుంది. రెండు గ్రామాలకు చెందిన కొందరు మత్స్యకారులు అనుకోకుండా బార్డర్ క్రాస్ చేస్తారు. దీంతో వాళ్లను విదేశీ జైల్లో బంధిస్తారు. అక్కడినుంచి వాళ్లు ఎలా బయటకు వచ్చారనే కథాంశంతో ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఇది రూపొందింది. 2024లోనే దీని చిత్రీకరణ ప్రారంభించారు. అయితే ఇటీవల ఇదే కథాంశంతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ ఈ కథ ఒరిజినల్ అని సంస్థ పేర్కొంది. ఇందులో సత్యదేవ్ సరసన ఆనంది నటించారు.



# అప్పుడే ఓటిటిలోకి వీరమల్లు

## 21 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో ప్రసారం

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్‌డ్ టాక్‌తో ఫర్వాలేదని అనిపించుకుంటోంది. మూడేండ్ల తర్వాత పవన్ నటించిన చిత్రం అవడం, హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ కావడం ఈ సినిమాకు మంచి హైప్ తీసుకు వచ్చాయి. అదీగాక ఎన్నడు లేనిది పవన్ కల్యాణ్ స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఓ రేంజ్‌లో ప్రమోషన్స్ చేయడం ఈ సినిమాకు బాగా కలిసి వచ్చి అదిరిపోయే ఓపెనింగ్స్ రాబట్టింది. అయితే.. ఇప్పుడు ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధం అవుతోంది.ఇప్పుడీ చిత్రం ఆగష్టు 21 గురువారం నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియో లో స్ట్రీమ్రింగ్‌కు రానుంది.17వ శతాబ్దంలో నడిచే కథగా రూపొందిన ఈ చిత్రంలో కృష్ణా తీరంలో లభించిన కోహినూర్ వజ్రం అనేక రాజుల చేతులు మారి మొగలుల చెంతకు చేరుతుంది. అదే సమయంలో దొంగతనాలు చేస్తూ నాటి బ్రిటీష్ వాళ్లకు, పాలెగాళ్లకు సింహస్వప్నంలా మారతాడు వీరమల్లు. ఓ చోరీ విషయంలో నాటి కుతుబ్ షాహీ సైనికులకు చిక్కుతాడు. అయితే.. దక్కన్ ఆత్మ గౌరవానికి చిహ్నమైన కోహినూర్ వజ్రాన్ని మొగలుల వద్ద నుంచి తీసుకు వస్తే అడిగింది ఇస్తా, చేస్తా అని ఆ రాజు మాట ఇవ్వడంతో ఢిల్లీ ప్రయాణం స్టార్ట్ చేస్తాడు. ఈక్రమంలో వీరమల్లుకు ఎదురైన ఘటనలు, అదే సమయంలో హిందువులపై జరుగుతున్న దాడుల విషయంలో ఏం చేశాడు, అసలు వీరమల్లు ఎవరు, అతని వెనక దాగి ఉన్న రహస్యం ఏంటి, చివరకు ఔరంగజేబుకు ఎదురు పడ్డాడా లేదా అనే పాయింట్ సినిమా సాగుతుంది. ముఖ్యంగా కీరవాణి సంగీతం ఈ సినిమాకు సెకండ్ హీరో అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. సినిమా చూస్తున్నంత సేపు ఎక్కడా బోర్ కొట్టనప్పటికీ అసలు మ్యాటర్‌కు వెళ్ళక పోవడమే కాస్త నిరూత్సాహ పరుస్తుంది.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685